Visakha Samacharam
MINI
FUNCTION HALL
@100P/5K
99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 70 విశాఖపట్నం, 21 డిశంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## దివ్యాంగులు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగులు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి బిజెపి పార్వతీపురం ఇన్చార్జ్ జివిఎల్ నరసింహా రావు రాజ్యసభ సభ్యులు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలీముకో జిల్లా అధికార యంత్రాంగము సంయుక్త నిర్వహణ స్వర్ణ భారతి స్టేడియంలో దివ్యాంగులకు ఉపకరణముల పంపిణీ కోసం జరుగుతున్న గుర్తింపు శిబిరమునకు విచ్చేసిన ప్రకాష్ రెడ్డి ప్రసంగిస్తూ దివ్యాంగుల పట్ల వారి అభివృద్ధి పట్ల ప్రధాని మోడీ ప్రత్యేకంగా వారికోసం సంక్షేమ కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నారని అన్నారు. దివ్యాంగులు మానసిక ధైర్యంతో సకలాంగుల వలె ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న నగర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి ప్రసంగిస్తూ విశాఖ జిల్లాలో ఉన్న ప్రతి దివ్యాంగునికి ఆసరా కల్పించడమే ప్రధాని ధ్యేయమని అన్నారు. అనేక రంగాలలో దివ్యాంగులను ప్రోత్సహించి వారి కోసము ఆనాటి పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు క్రీడా ప్రాంగణం నిర్మించుటకు పది ఎకరాల భూమిని శాంక్షన్ చేయించారని కానీ నేటికీ కార్యరూపం దాల్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట గంగయ్య, రామ్ కుమార్,

(మిగతా 2లో)

## ఓటర్ల జాబితా రూపకల్పనపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓటర్ల జాబితా రూపకల్పనపై ఈ ఆర్వోలు, ఏఈఆర్వోలు, ఆ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే ఇతర అధికారులు, బీఎల్వోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ సెక్రటరీ, ఓటర్ల జాబితా పరిశీలకులు జె. శ్యామలరావు పేర్కొన్నారు. ఏ కోణంలో ప్రశ్న వేసినా సమాధానం చెప్పే విధంగా సిద్ధమై ఉండాలని సూచించారు. ఫారం 6, 7, 8 దరఖాస్తుల ఉద్దేశాలను, అందులో పొందుపరిచిన వివరాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హితవు పలికారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం విశాఖపట్టణం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈఆర్వోలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఓటర్ల జాబితా రూప కల్పనలో అవలంబిస్తున్న విధానాల గురించి, చేపడుతున్న చర్యల గురించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్షించారు.

సమావేశంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న చర్యల గురించి జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పరిశీలకులకు వివరించారు. ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించి ఓటర్లలో చైతన్యం కల్పించామని, యువ ఓటర్లను చేర్పించామని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి తొలగింపులు, చేర్పుల ప్రక్రియను చేపడుతున్నామని, ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు సమన్వయ కృషి చేస్తున్నామని

(మిగతా 2లో)

## 24X7 త్రాగునీటి సరఫరా పథకం ప్రాజెక్టును పరిశీలించిన జివిఎంసి కమీషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సిఎం సాయి కాంత్ వర్మ బుధవారం నగర పరిధిలో మద్రిపాలెం వద్దగల 24×7 తాగునీటి సరఫరా పథకం ప్రాజెక్టును పరిశీలించారు. ఈ పరిశీలనలో ప్రాజెక్టు వివరాలు నీటి సరఫరా విధానాన్ని జివిఎంసి పర్యవేక్షక ఇంజినీర్

(మిగతా 2లో)

## ఎన్టీఆర్ ఆసుపత్రిలో సీటీ స్కాన్‌ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రిలో అత్యాధునికమైన సీటీ స్కాన్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ మరొక వారం, పది రోజుల్లో అందుబాటులోకి రానున్నది.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ జిల్లా ఆస్పత్రిలో సీటీ స్కాన్ అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ పరిస్థితిని గమనించిన తాను అదాని ఫౌండేషన్ యాజమాన్యాన్ని సంప్రదించి సీటీ స్కాన్‌ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సీటీ స్కాన్ ఏర్పాటుకు సహకరించిన అదాని

(మిగతా 2లో)

## దివ్యాంగుల ఆటల పోటీలకు సెలక్షన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆరవ పారా అథ్లెక్స్ ఛాంపియన్షిప్ 2023-24 గాను దివ్యాంగులకు ఆటల పోటీలు ఈనెల 24వ తారీఖున సెలక్షన్లు జరుగునని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలుపుతూ దీనికి సంబంధించిన బ్రోచరణ నిర్వాహకులు, పలువురు కార్పొరేటర్‌తో కలిసి విడుదల చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ గోవాలో జరిగే 22వ నేషనల్ అథ్లెక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఈనెల 24వ తేదీన విశాఖపట్నం పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్లో సెలక్షన్లు జరుగుతాయని తెలిపారు, దీనికి సంబంధించి ప్రోగ్రాం నిర్వాహకులు వై శ్రీనివాస్ గౌడ్‌ను దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోగలరని తెలియజేయడమైనది. ఫోన్ నెంబర్ 70135 69514 లేదా 80741 06154 నెంబర్లను సంప్రదించి వెంటనే తమ పేర్లు నమోదు చేసుకోగలరని మేయర్ తెలిపారు.

## సర్వదర్శనం టోకెన్ల రద్దు

### తొమ్మిది కౌంటర్లలో వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు



తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపడుతోంది. ఈ సందర్భంగా డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. డిసెంబరు 22న అదేరోజు శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుపతిలో మంజూరు చేసే సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లను టీటీడీ రద్దు చేసింది.

వైకుంఠ ద్వార దర్శనం : శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపడుతోంది. డిసెంబరు 22న అదేరోజు దర్శనానికి సంబంధించిన సర్వదర్శనం టోకెన్ల రద్దు చేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. డిసెంబరు 22వ తేదీ మధ్యాహ్నం 2గంటల నుండి తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ ప్రారంభం

(మిగతా 2లో)



## (మొదటి పేజీ తరువాయిలు)

### దివ్యాంగులు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలి

దానేష్ దుర్గరాజు పాల్గొన్నారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, మరియు ఏపీ డి దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో 300 మందికి పైగా దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ తెలియజేశారు. వీరందరికీ ఆరు వారాల నుంచి 8 వారాల్లోపు ఉపకరణములు అందజేస్తారని అన్నారు.

### ఓటర్ల జాబితా రూపకల్పనపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

పేర్కొన్నారు.

అనంతరం ఓటర్ల జాబితా పరిశీలకులు జె. శ్యామలరావు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. అత్యంత ఖచ్చితమైన జాబితా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన కృషి చేయాలన్నారు. పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు ప్రతి అధికారీ ఓటర్ల జాబితా రూపకల్పనపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఉన్నతాధికారులు అడిగే అన్ని ప్రశ్నలకు కచ్చితమైన సమాధానం చెప్పే విధంగా స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. ఈపీ (ఎలక్టోరల్ పాప్యులేషన్) రేషియో 750కి మించి ఉంటే గనుక మరొక సారి విశ్లేషణ చేయాలని, ఆ సంఖ్యను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అసాధారణ తొలగింపులు, చేర్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకటికి రెండు సార్లు విశ్లేషణ చేసుకోవాలని చెప్పారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చే వినతులపై సకాలంలో స్పందిస్తూ సమస్యను పరిష్కరించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో వ్యవహరిస్తూ ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా పారదర్శక విధానాలు పాటిస్తూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

బీఎల్వోలతో ప్రత్యేకంగా మాట్లాడిన పరిశీలకులు సమావేశం అనంతరం ఓటర్ల జాబితా పరిశీలకులు ఒక్కో నియోజకవర్గం నుంచి ఐదుగురేసి బీఎల్వోలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారి పోలింగ్ స్టేషన్ పరిధిలో సేకరించిన ఫారం 6, 7, 8 దరఖాస్తులను పరిశీలించారు. ఏయే దరఖాస్తు ఎందుకు ఉంటుంది? ఏయే చర్యలు చేపట్టాలి అనే అంశాలపై బీఎల్వోలను ప్రశ్నించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఈఆర్వోలు భాస్కర రెడ్డి, హుస్సేన్ సాహెబ్, లక్ష్మారెడ్డి, మూర్తి, శేషశైలజ, అఖిల తదితరులు పాల్గొన్నారు.

### 24X7 త్రాగునీటి సరఫరా పథకం ప్రాజెక్టును పరిశీలించిన జివిఎంసి కమీషనర్

కెవిఎస్ రవిని అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం యొక్క స్మార్ట్ వాటర్ వర్కింగ్ సిస్టం వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పర్యవేక్షక ఇంజనీర్ కెవిఎస్ రవి, ఎన్.సి.సి లిమిటేడ్ ప్రతినిధి రంగారావు కమిషనర్‌కు వివరించారు.

అనంతరం వివరాలను తెలుసుకున్న కమీషనరు మాట్లాడుతూ, ఏడిబి నిధులతో చేపట్టిన 24×7 తాగునీటి సరఫరా పథకం నుండి 40.39 స్క్వేర్ కిలోమీటర్ల ద్వారా 48 వేల కనెక్షన్లు లక్ష్యం కాగా ప్రస్తుతం పదిహేను వేల నీటి కనెక్షన్లు ద్వారా నీటి సరఫరా అందించడం జరుగుతున్నందున మౌలిక నీటి కనెక్షన్లను త్వరితగతిన పూర్తి చేయాలని కమీషనరు ఎస్.ఇ రవిని ఆదేశించారు. ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా పైపులైన్లను, మరమ్మత్తులను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా నీరు అందించే వ్యవస్థను పటిష్ట పరచాలని అన్నారు. పద్మనాభపురంలో పంపింగ్ హౌస్ సంస్థల వివాదం సమస్యపై వెంటనే చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను కమీషనరు ఆదేశించారు. ఈ పథకానికి ప్రభుత్వం నుండి నిధులు రావాల్సి ఉన్నందున నిధుల విడుదలకు వెంటనే ప్రభుత్వానికి లేఖ రాయాలని ఎస్.ఇ రవిని ఆదేశించారు. మొత్తం 6 రిజర్వాయర్లలో 4 రిజర్వాయర్లు ఇప్పటికే పూర్తయినందున మిగిలిన 2 రిజర్వాయర్లు వెంటనే పూర్తి చేయాలని కమీషనరు ఆదేశించారు. తాగునీటి పైపులైన్ల పనులను జనవరి 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని కమీషనరు అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజనీర్ మత్స్యరాజు, జోన్-5 కమీషనరు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సర్వదర్శనం టోకెన్ల రద్దు

కానున్నాయి. డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. డిసెంబరు 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ ప్రారంభమవుతుంది. టోకెన్లు పూర్తయ్యే వరకు నిరంతరాయంగా టోకెన్ల జారీ జరుగుతుంది.

**తొమ్మిది కేంద్రాల్లో టికెట్లు** : తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, జీవకోన హైస్కూల్, బైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్, ఎంఆర్ పల్లిలోని జడ్‌పి హైస్కూల్‌లో కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్లలో 4 లక్షలకు పైగా సర్వదర్శనం టోకెన్ల కోటా పూర్తయ్యే వరకు మంజూరు చేస్తామని వెల్లడించారు. కౌంటర్ల వద్ద ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేశామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, అల్పాహారం, టీ, కాఫీ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. టోకెన్లు, టికెట్లు పొందిన భక్తులను 24 గంటలు ముందు మాత్రమే తిరుమలకు అనుమతిస్తామని అధికారులు స్పష్టం చేసారు. దర్శన టోకెన్లు ఉన్నవారిని మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని, టోకెన్లు లేని భక్తులు తిరుమలకు వెళ్లవచ్చు గానీ దర్శనానికి అనుమతించమని వెల్లడించారు.

**సేవలు రద్దు** : డిసెంబరు 24న వైకుంఠ ద్వాదశిని పురస్కరించుకుని తెల్లవారుజామున 4.30 నుండి 5.30 గంటల వరకు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నాన మహోత్సవం వైభవంగా జరుగనుంది. ఈరోజును స్వామి పుష్కరిణి తీర్థ ముక్కోటి అని కూడా పిలుస్తారు. ఈ పర్వదినాల నేపథ్యంలో డిసెంబరు 22 నుండి 24వ తేదీ వరకు, డిసెంబరు 31, జనవరి 1వ తేదీల్లో శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. సహస్ర దీపాలంకార సేవను ఏకాంతంగా నిర్వహిస్తారు. ఈ పది రోజుల పాటు ఇతర ఆర్జిత సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ విఐపిలకు, కుటుంబ సభ్యులకు పరిమిత సంఖ్యలో మాత్రమే బ్రేక్ దర్శనం ఇవ్వబడుతుంది. 10 రోజుల పాటు సిఫారసు లేఖలు స్వీకరించరని టీటీడీ స్పష్టం చేసింది.

## ఎన్టీఆర్ ఆసుపత్రిలో సీటీ స్కాన్‌ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని చెప్పారు. సుమారు 15, 16 మండలాలకు చెందిన రోగులు ఈ ఆసుపత్రికి వస్తుంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి తెలియజేశారు. సీటీ స్కాన్ నిర్వహణకు సంబంధించిన వైద్యులను, సిబ్బందిని కూడా పూర్తిస్థాయిలో నియమిస్తున్నామని ఆయన తెలియజేశారు. అలాగే సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ఆసుపత్రిలో 50 పడకలతో కూడిన క్రిటికల్ కేర్ వార్డును కూడా ఏర్పాటు చేస్తున్నామని, ప్రాథమిక పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఆస్పత్రిలో డాక్టర్లు, నర్సుల సంఖ్యను గణనీయంగా పెంచామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. గతంలో ఏ ఆసుపత్రికి మంచి పరీక్షలు నిమిత్తం రోజుకు 400 నుంచి 600 మంది వరకు వచ్చే వారిని, ఇప్పుడు ఎనిమిది వందల నుంచి 1200 మంది వరకు వస్తున్నారని, ఇన్ పేషంట్ల కోసం 200 పడకల వార్డులు పూర్తి సౌకర్యాలతో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ఇదిలా ఉండగా గత ప్రభుత్వం ఈ ఆసుపత్రితో వ్యాపారం చేసుకుందని, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత రోగులకు సేవలు అందించడమే పరమావధిగా పని చేస్తోందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. పేదలకు వైద్యం అందించే విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, గత ప్రభుత్వం పేదలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. పేదలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే, పూర్తిస్థాయిలో కోరుకునేంతవరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని అమర్నాథ్ చెప్పారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు మందపాటి జానకిరామ రాజు, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్.కే. విష్ణుమూర్తి, జాజుల రమేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వైకుంఠ ఏకాదశినాడు రుషికొండ శ్రీవారి ఆలయంలో ప్రత్యేక దర్శనాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 23వ తేదీ శనివారం రోజున రుషికొండ వద్ద శ్రీవారి ఆలయంలో ప్రత్యేక దర్శనాలకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ ఏఈవో జగన్మోహనాచార్యులు తెలిపారు. ఆ రోజు ఉదయం 4.00 నుంచి 6.00 గంటల వరకు ప్రముఖులకు, అధికారులకు, దాతలకు వీఐపీ దర్శనాలు ఉంటాయని, 6 గంటల తర్వాత సర్వదర్శనాలు మొదలవుతాయని పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను కొండ కింద భాగంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. కార్లు ఇతర వాహనాలు మెయిన్ ఆర్చ్ ద్వారా లోపలికి ప్రవేశించి ఎండాడ వైపు ద్వారం నుంచి బయటకు వెళ్లవలసి ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు ఆలయ అధికారులకు సహకరిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### పంచాంగం

గురువారం 21-12-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : శు. నవమి ఉ. 11.43
నక్షత్రం : రేవతి రా. 12.12
వర్జ్యం : ప. 12.54 ల 02.24

## విద్యార్థుల విదేశీ విద్యకు రూ.2.23 కోట్ల ఆర్థిక సాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థుల ఆశయాలకు అనుగుణంగా ఆర్థిక చేయూతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం విడుదల చేశారు. ఈ రెండు పథకాల్లో భాగంగా జిల్లా నుంచి 24 మంది విద్యార్థులు రూ.2,23,23,020ల మేర ఆర్థిక లబ్ధి పొందారు. 2022-23, 2023- 24 సం॥లకు జగనన్న విదేశీ విద్యాదీవెన, 2023-24 సం॥కు జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మీట నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారు.

జిల్లాలో 2022-23లో జగనన్న విదేశీ విద్యాదీవెన కింద 12 మంది విద్యార్థులు లబ్ధి పొందగా వారికి 1.12 కోట్లు, 2023-24సం.లోని ఏడుగురికి 1.6 కోట్లు, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద ఐదుగురికి రూ.5 లక్షలు వెరసి 24 మంది విద్యార్థులు ఆర్థిక ప్రయోజనం పొందారు.

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం నిధులను విద్యార్థుల ఖాతాల్లో జమచేశారు. ఈ క్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం జిల్లాలోని అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులకు రూ.2,23,23,020ల విలువ గల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ఎం. పోలినాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె. రామారావు, బి. సి. సంక్షేమ అధికారి కె. శ్రీదేవి, ఇతర జిల్లా అధికారులు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

వి-శాఖ సమాచారమ్
గురువారం 21-12-2023

# నమస్కారం విలువ

ప్రస్తుతం సమాజంలోని అనేక సమస్యలకు మూలకారణం ఒకరి నొకరు గౌరవించుకోక పోవడమే! అహంకారం వదిలి, ఎదుటి వారిని చులకనగా చూడడం వలన అనర్థాలు జరుగుతున్నాయి.

మహాభారత యుద్ధ సమయంలో "మీరు పక్షపాతంగా యుద్ధం చేస్తున్నారు" అని దుర్యోధనుడు అన్న వ్యంగ్యమైన మాటలకు బాధపడిన భీష్మ పితామహుడు "నేను రేపు పాండవులను చంపుతాను" అని ప్రకటించాడు.

అంతే, పాండవుల శిబిరంలో ఆందోళన పెరిగింది. భీష్ముని సామర్థ్యం గురించి అందరికీ తెలుసు కాబట్టి, జరగబోయే పరిణామాల గురించి భయంతో కలవరపడ్డారు. అప్పుడు శ్రీ కృష్ణుడు తన వెంట ద్రౌపదిని తీసుకొని భీష్ముని శిబిరానికి వెళ్ళాడు.

తను బయటే నిలబడి ద్రౌపదితో "నీవు వెళ్లి భీష్మునికి నమస్కరించు, ఆయన" అఖండ సౌభాగ్యవతీ భవ" అని ఆశీర్వదిస్తాడు. తర్వాత జరిగేది గమనించు అన్నాడు.

ద్రౌపది అలానే చేసింది, భీష్ముడు దీవించి, "ఏంటమ్మా! ఇంత రాత్రి ఒంటరిగా వచ్చావు. నిన్ను కృష్ణుడు తీసుకు వచ్చాడు కదా!" అన్నాడు.

దానికి ద్రౌపది "అవును తాతయ్యా! అన్న శిబిరం బయట నిలబడి ఉన్నారు" అన్నది. భీష్ముడు బయటకు వెళ్ళగా, ఇద్దరూ ఒకరికి ఒకరు నమస్కరించుకున్నారు.

వెంటనే భీష్ముడు "నాకు తెలుసు కృష్ణా, మీరు ఇలా చేస్తారని. ప్రతిజ్ఞ కన్నా దీవెనకు ప్రభావం ఎక్కువ. నేను పాండవుల జోలికి రాకుండా ఉండేందుకు ఇలా చేయండి" అని ఒక మార్గం ఉపదేశించాడు.

శిబిరం నుండి తిరిగి వస్తున్నప్పుడు, శ్రీ కృష్ణుడు ద్రౌపదితో "నీవు వెళ్లి భీష్మునికి నమస్కరించడం ద్వారా నీ భర్తలు జీవితాన్ని పొందారు".

"ఇలాగే, నీవు ప్రతిరోజూ భీష్ముడు, ధృతరాష్ట్రుడు, ద్రోణాచార్యుడు లాంటి పెద్దలకు నమస్కరిస్తూ ఉండు. అలాగే దుర్యోధనుడు, దుశ్శాసనుడి భార్యలు కూడా ఆ పెద్దలతో పాటు పాండవులకు కూడా నమస్కరిస్తూ ఉంటే బహుశా ఈ యుద్ధం ఆగిపోవచ్చు. ఒక్క నమస్కారానికి అంతటి భాగ్యం కలుగుతుంది" అన్నాడు.

ఇంటిలోని పిల్లలు మరియు కోడళ్లు ప్రతిరోజూ ఇంటి పెద్దలకు నమస్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకుంటే ఆ ఇంటిలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. పెద్దల ఆశీర్వాదాలు కవచం లాగా పనిచేస్తాయి.

ఎందుకంటే, నమస్కారం ప్రేమ.
నమస్కారం క్రమశిక్షణ.
నమస్కారం చల్లదనం.
నమస్కారం గౌరవాన్ని నేర్పుతుంది.
నమస్కారం మంచి ఆలోచనలను ఇస్తుంది.
నమస్కారం సంస్కారాన్ని నేర్పుతుంది.
నమస్కారం కోపాన్ని తొలగిస్తుంది.
నమస్కారం కన్నీళ్లను కడిగివేస్తుంది.

ఎక్కడ సజ్జన సాంగత్యం లభిస్తుందో అక్కడ ప్రతిభ ఇనుమడిస్తుంది. మంచి సంస్కారాలు అలవర్చుకొంటే తరతరాలుగా వంశాభివృద్ధి జరుగుతుంది.

## బెన్నవోలులో ధర్మశ్రీ ఇష్టా గోష్టి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం గన్నవరం గ్రామంలో బుధవారం మార్నింగ్ వాక్‌లో ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పి.ఎస్ పేట మీదుగా వాకింగ్ చేస్తూ బెన్నవోలులో జరిగిన ఇష్టా గోష్టి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఉన్న స్థానిక నాయకులను ఉదయాన్నే కలిసి వాళ్లతో ముచ్చటించారు. ప్రజలందరికీ సమన్యాయం చేసి, మంచి చేయాలనే ఉద్దేశంతో గ్రామంలో మీరు అందరు పనిచేయాలని కార్యకర్తలకు ఆదేశించారు.

## సినీ గాయని మంగ్లీని కలిసిన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** సినీ గాయిని మంగ్లీ, ఆమె సోదరీ ఇంద్రావతిని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కలిశారు. హైదరాబాద్ ఫిలింనగర్‌లో మంగళవారం మంగ్లీతో భేటి అయ్యారు. త్వరలో జరగబోయే 2024 ఎన్నికల్లో తన తరపున ఎన్నికల ప్రచారానికి చోడవరం రావాల్సిందిగా ధర్మశ్రీ వారిని ఆహ్వానించారు. వారిద్దరు ప్రచారానికి వస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో సినీ గాయని మంగ్లీ చోడవరంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏఓఐ ఆవిర్భావానికి 20 ఏళ్లు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ ఇండియా( ఏవోఐ) ప్రారంభమై నేటికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం జిల్లాలోని చోడవరం బ్రాంచ్ వద్ద ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం ముందు యూనియన్ సభ్యులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సిరిసిల్ల శ్రీనివాస్, తగరంపూడి నూకరాజు, బొడ్డు శ్రీరామ్మూర్తి నారాయణమూర్తి తదితరులు మాట్లాడుతూ గత 20 ఏళ్లలో ఏజెంట్స్ యూనియన్ సాధించిన విజయాలను తెలియజేశారు.

## 22న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ



**విజయనగరం:** గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణ కోసం పోషకాహారాన్ని అందించే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా టేక్ హోమ్ రేషన్ కిట్లు జిల్లా వ్యాప్తంగా ఈనెల 22న పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 1372 కేంద్రాల పరిధిలోని 15,076 మంది గర్భిణులు, బాలింతలకు ఈ కిట్లను పంపిణీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు సుమారు 9,318 కిట్లను ఆయా మండలాలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఆరు మండలాలు మినహా మిగిలిన అన్ని మండలాలు, మున్సిపాలిటీలకు ఇప్పటికే ఈ కిట్లను చేర్చడం జరిగిందని తెలిపారు. మిగిలిన ఆరు మండలాలకు గురువారం నాటికి కిట్లు చేరుకుంటాయని తెలిపారు. ఈ కిట్లను శుక్రవారం ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తారని తెలిపారు. సచివాలయ ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో పంపిణీ జరుగుతుందని వివరించారు.

అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దె విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 2499 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1182 కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వీటికి ఈ ఏడాది నవంబరు నెల వరకు బకాయిలు లేకుండా అద్దె పూర్తిగా చెల్లించేందుకుగానూ రూ.1,20,36,441 విడుదల చేశారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు తెరుచుకొని, యథావిధిగా పిల్లలకు పోషకాహారాన్ని అందించడం జరుగుతోందని తెలిపారు.

## కాపీరైట్ ఉల్లంఘన కేసుల్లో పీపీఎల్ ఇండియాకు గణనీయమైన విజయాన్ని అందించిన ఢిల్లీ హైకోర్టు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కొత్త ఏడాది మరియు క్రిస్మస్ వేడుకల సందర్భంగా, ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ (PPL ఇండియా) 70 లక్షల పాటల విస్తృతమైన కేటలాగ్‌ను రక్షించేందుకు సిద్ధమైంది. దానికి కారణం... కాపీరైట్ ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఢిల్లీ హైకోర్టు అద్భుతమైన నిర్ణయాన్ని అందించింది. దీనివల్ల, అవసరమైన లైసెన్స్ లేకుండా PPLకు సంబంధించిన కాపీరైట్ పాటలను ప్లే చేసే అవకాశం ఉండదు.

కాపీరైట్ మ్యూజిక్ రంగంలో పీపీఎల్ ఇండియా 80 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. ఇంకా చెప్పాలంటే ప్రజా ప్రదర్శన హక్కులను పర్యవేక్షిస్తూ పవర్ హౌస్ లాంటి సేవలు అందిస్తుంది పీపీఎల్ ఇండియా. అంతేకాకుండా ఈ సంస్థకు T-series, Saregama, Sony Music, Universal Music, Warner Music, Times Music వంటి పరిశ్రమల దిగ్గజాలతో సహా 400౦ మ్యూజిక్ లేబుల్‌లచే కేటాయించబడిన స్పీడ్ రికార్డ్‌లు, పాటల శ్రేణిని నిర్వహిస్తోంది.

గౌరవనీయమైన ఢిల్లీ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులు పీపీఎల్ ఇండియాకు భారతదేశానికి అద్భుతమైన ప్రయోజనకారిగా ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేకంగా One8 కమ్యూన్ (విరాట్ కోహ్లి యాజమాన్యం), Tim Hortons, Aptronix, Unicorn, Gola, Sizzler, Str8up హాస్పిటాలిటీ (డ్యూటీ ఫ్రీ, సాసీ ఆస్కార్, టూ ఇండియన్ మొదలైన బ్రాండ్‌లు) లాంటి ప్రముఖ సంస్థలు కాపీరైట్ చేయబడిన సౌండ్ రికార్డింగ్‌లను అనధికారికంగా ఉపయోగించకుండా ఉండేందుకు ఉపయోగపడుతున్నాయి. చట్టాలను ఉల్లంఘించే సంస్థలకు వ్యతిరేకంగా నిషేధాజ్ఞలను జారీ చేయడం ద్వారా భారతదేశంలోని వివిధ న్యాయస్థానాలు పీపీఎల్ ఇండియాకు మద్దతునిస్తున్నాయి.

అంతేకాకుండా చండీగఢ్ డీజే అసోసియేషన్ తప్పుదోవ పట్టించే ప్రచారాలను కూడా ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ సంస్థ పీపీఎల్ ఇండియా నుంచి లైసెన్స్‌లను పొందకుండా కాపీరైట్ సంగీతాన్ని ఉపయోగించుకునేందుకు ప్రయత్నించాయి. న్యాయస్థానం అలాంటి సంఘాలను నిస్సందేహంగా నిరోధించింది. పీపీఎల్ తన విస్తృతమైన సంగీత కచేరీల యొక్క చట్టబద్ధమైన ఉపయోగం కోసం లైసెన్స్‌లను జారీ చేసే హక్కును పునరుద్ఘాటించింది.

కంపెనీని సంప్రదించిన తర్వాత, కాపీరైట్ హోల్డర్ల హక్కులను కాపాడడంలో, మరియు క్రియేటర్స్ కు న్యాయమైన పరిహారం అందేలా చేయడంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తిరుగులేని మద్దతుకు పీపీఎల్ ఇండియా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ అద్భుతమైన తీర్పు సంగీత పరిశ్రమలో మేధో సంపత్తి హక్కులను గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను బలపరుస్తాయి.

## ఈ పథకం లేకుంటే మా అమ్మాయి విదేశాల్లో చదివే పరిస్థితే లేదు

**విజయనగరం:** పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ఆయా వర్గాల విద్యార్థుల్లో జీవితంలో తమ కలలు సాకారం చేసుకునేందుకు, ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చుకునేందుకు నిచ్చెన వేస్తోంది. విదేశాల్లో విద్యాభ్యాసం అంటేనే లక్షల రూపాయల ఖర్చుతో కూడుకొన్న వ్యవహారం. తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో అటువంటి విదేశీ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసంపై ఊహించడానికే సాహసించలేని పరిస్థితుల్లో కష్టపడి చదివి ప్రపంచంలోని టాప్ ర్యాంకు విశ్వవిద్యాలయాల్లో సీట్లు సంపాదించిన ఆయా వర్గాల విద్యార్థులు, విద్యార్థినులు యీ పథకం సహాయంతో ఎలాంటి ఆర్థికపరమైన ఒత్తిడి లేకుండా తమ కోర్సులను పూర్తిచేస్తున్నారు.

ఇందుకు ప్రబల ఉదాహరణ విజయనగరం పట్టణానికి చెందిన నహాజ్ మరియం అనే విద్యార్థిని. బి.టెక్‌లో ఆర్కిటెక్చర్ పూర్తిచేసిన ఈ ముస్లిం బాలిక తండ్రి వ్యాపారం చేస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలోని మిచిగాన్ విశ్వవిద్యాలయంలో ఆర్కిటెక్చర్‌లో మాస్టర్స్ కోర్సు చేస్తున్న ఈ బాలిక ఉన్నత విద్యకోసం రూ.67.50 లక్షల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తోంది. ఇందులో ఒక విడత సహాయంగా రూ.18.49 లక్షలు ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ బుధవారం విడుదల చేశారు.

విదేశీ విద్యాదీవెన పథకం లేకపోతే తన బిడ్డ విదేశీ విద్య ఆలోచనే చేసేది కాదని మరియం తల్లి రుబీనా చెప్పారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమ బిడ్డకు ఫీజు గురించి ఆలోచనే లేకుండా నిశ్చింతగా తన కోర్సు చేసే పరిస్థితి ఏర్పరచిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కు తన కుటుంబం కృతజ్ఞతగా ఉంటుందన్నారు. ఇదే తరహాలో జిల్లాలో మరో ఐదుగురు బి.సి.విద్యార్థులు ప్రభుత్వం అందించిన సహాయంతో విదేశాల్లో తమ ఉన్నతవిద్యను పూర్తిచేస్తున్నారు

సివిల్స్ పరీక్షకు సన్నద్ధం కావడం అంటేనే ఎంతో ఖర్చుతో కూడుకొన్నదని, అటువంటి పరిస్థితుల్లో తమకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచి ప్రోత్సహించడం తమ వంటి పేద కుటుంబాల విద్యార్థులకు ఎంతో తోడ్పాటు ఇస్తుందని రూ.1 లక్ష రూపాయలు సివిల్స్ ప్రోత్సాహక మొత్తం అందుకున్న కొత్తవలసకు చెందిన పీలా ద్వారకానాథ్ అనే యువకుడు చెప్పారు.

రేగిడి ఆమదాలవలసకు చెందిన డా.మామిడి శ్రీహర్షిణి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేసింది. ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన యీమె సివిల్స్ పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ తీసుకుంటోంది.

జిల్లాలో సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన ఆరుగురు అభ్యర్థులకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.1 లక్ష వంతున ప్రోత్సాహక మొత్తం మంజూరు చేసింది. వీరిలో ఐదుగురు బి.సి. అభ్యర్థులు కాగా ఒకరు ఎస్.సి. అభ్యర్థి. దీనిని బట్టి యీ పథకం ఆయా వర్గాలవారికి ఎంతగా ఉపయోగపడుతుందో గ్రహించవచ్చు.



# దానిమ్మ వల్ల ప్రయోజనాలు



మన హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మన ఆహారాన్ని పర్యవేక్షించడం చాలా ముఖ్యం. మన వయస్సు పెరిగే కొద్దీ మంచి హృదయ ఆరోగ్యం చాలా ముఖ్యమైనది. గుండె సమస్యలతో బాధపడేవారు రోజుకు మూడు దానిమ్మలను తినాలి, ఎందుకంటే అవి గుండెకు చాలా ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తాయి.

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు 1 దానిమ్మ పండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దాని పూర్తి ప్రయోజనాలను పొందాలంటే, ఆహారం మరియు జీవనశైలిలో సర్దుబాట్లు అలాగే ఇతర జీవనశైలి మార్పులను చేయాలి.

**దానిమ్మ రసం :** గ్రీన్ టీ లేదా రెడ్ వైన్ కంటే దానిమ్మ రసంలో దాదాపు మూడు రెట్లు ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. దానిమ్మ రసంలోని పాలీఫెనాల్స్ యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్ అని కూడా పిలువబడే తక్కువ-సాంద్రత కలిగిన పోప్రొటీన్ (LDL)ని తగ్గించడంతో పాటు అనేక గుండె ప్రయోజనాలను అందిస్తాయి. ముదురు ఎరుపు రంగుతో, దానిమ్మ రసం చూడటానికి అందంగా ఉండటమే కాకుండా, ఇతర రసాల కంటే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. అరకప్పు దానిమ్మపండులో 80 కేలరీలు, 16 గ్రాముల కార్బోహైడ్రేట్లు మరియు మూడు గ్రాముల ఫైబర్ ఉంటాయి. దానిమ్మలో ఫోలేట్, పొటాషియం మరియు విటమిన్ కె వంటి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.

**గుండె ఆరోగ్యం:** దానిమ్మ ధమనులను శుభ్ర పరచడానికి, రక్తపోటును తగ్గించడానికి మరియు రక్త నాళాలలో అడ్డంకులు ఏర్పడకుండా నిరోధించడానికి సహాయపడుతుంది, తద్వారా మంచి గుండె ఆరోగ్యానికి దోహదపడుతుంది.

**రక్తాన్ని పలుచగా చేస్తుంది :** దానిమ్మలోని యాంటీ ఆక్సిడెంట్లు 'మీ రక్తాన్ని పలచబరచడానికి' సహాయపడతాయి. దానిమ్మ గింజలు మీ బ్లడ్ ప్లేట్‌లెట్స్ గడ్డకట్టకుండా నిరోధిస్తాయి.

రక్తం గడ్డకట్టడంలో రెండు రకాలు ఉన్నాయి, మొదటిది కోత లేదా గాయం నుండి కోలుకోవడం వేగవంతం కాదు మరియు రెండవది గుండె, ధమనులు లేదా శరీరంలో ఎక్కడైనా అంతర్గతంగా గడ్డకట్టడం. ఈ రకమైన కణితులు నిరపాయమైనవి కావు మరియు ప్రాణాంతకం కావచ్చు.

**ధమనుల అడ్డంకులను తొలగిస్తుంది:** మన వయస్సులో, మనం జీవిస్తున్న జీవనశైలి వల్ల మన ధమనుల గోడలు గట్టిపడతాయి మరియు కొన్నిసార్లు కొలెస్ట్రాల్ కారణంగా నిరోధించబడతాయి. దానిమ్మలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చెడు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను నివారిస్తాయి. కాబట్టి దానిమ్మపండు తినడం వల్ల అదనపు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది మరియు ధమని గోడలు గట్టిపడకుండా చేస్తుంది.

**ఆక్సిజన్ మాస్క్ :** దానిమ్మ మన రక్తంలో ఆక్సిజన్ స్థాయిని పెంచడానికి సహాయపడుతుంది. దానిమ్మలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, కొలెస్ట్రాల్‌ను తగ్గించి రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తాయి. ఇవన్నీ అంతిమంగా రక్తాన్ని శరీరమంతా ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రవహించటానికి సహాయ పడతాయి.

# ఆల్కహాల్ తాగడం వల్ల ప్రమాదాలు!



ఈ రోజుల్లో మద్యం తాగే వారి సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతోంది. మద్యం సేవించడం ప్రమాదకరమని తెలిసినా ఆ తప్పు చేస్తున్నారు. మద్యము సేవించడం మీ శరీరముపై తీవ్రమైన హానిని కలిగించవచ్చు. ఎక్కువసేపు మద్యం సేవించడం లేదా ఒకేసారి ఎక్కువగా తాగడం మీ ఆరోగ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

మీ గుండె నుండి మీ కడుపు వరకు, మద్యం సేవించడం స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉంటుంది. అందుకే మీ ఆల్కహాల్ వినియోగాన్ని తగ్గించడం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలికి మారడం చాలా ముఖ్యం.

**జీర్ణ రుగ్మతలు:** అతిగా మద్యం సేవించడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఇది మీ ప్రేగులు ఆహారాన్ని జీర్ణం చేయకుండా మరియు పోషకాలు మరియు విటమిన్లను గ్రహించకుండా నిరోధిస్తుంది. అలాగే, అతిగా తాగడం వల్ల గ్యాస్, ఉబ్బరం, విరేచనాలు మరియు పొత్తికడుపు నిండుగా ఉంటుంది. ఆల్కహాల్ కడుపు యొక్క లైనింగ్‌ను చికాకుపెడుతుంది, దీని వలన అదనపు యాసిడ్ ఏర్పడటం మరియు చేరడం జరుగుతుంది. ఈ దీర్ఘకాలిక మంట కడుపు పూతలకి దారి తీస్తుంది, ఇది అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది.

**అధిక రక్త పోటు :** రక్త నాళాల గోడలపై రక్తం యొక్క శక్తి నిరంతరం ఎక్కువగా ఉన్నప్పుడు అధిక రక్తపోటు ఏర్పడుతుంది. ఆల్కహాల్ అధిక రక్తపోటుతో సహా గుండె సంబంధిత సమస్యలతో ముడిపడి ఉంటుంది. మితిమీరిన మద్యపానం రక్తనాళాల్లోని కండరాలను ప్రభావితం చేస్తుంది, తద్వారా అవి ఇరుకైనవి మరియు వాటిని మరింత దెబ్బతీస్తాయి. ఒకేసారి మూడు కంటే ఎక్కువ పానీయాలు తీసుకోవడం వల్ల తాత్కాలికంగా రక్తపోటు పెరుగుతుంది, అయితే పదేపదే ఆల్కహాల్ తీసుకోవడం రక్తపోటులో దీర్ఘకాలిక పెరుగుదలకు దారితీస్తుంది.

**కాలేయం దెబ్బతింటుంది:** ఆల్కహాల్ తీసుకోవడం వల్ల శరీరంలో ఎక్కువగా ప్రభావిత మయ్యే అవయవం కాలేయం. మద్యం సేవించిన తర్వాత, అది కడుపులో శోషించ బడుతుంది. ఇది మీ రక్తప్రవాహంలోకి వెళ్లి కాలేయంలోకి ప్రవేశిస్తుంది. మీ కాలేయం ఆల్కహాల్‌ను విచ్ఛిన్నం చేయడానికి ఎంజైమ్‌లను విడుదల చేసే అతిపెద్ద అంతర్గత అవయవం. అయినప్పటికీ, ఒక సమయంలో లేదా ఎక్కువ కాలం పాటు ఎక్కువ ఆల్కహాల్ తాగడం ఆల్కహాల్ జీవక్రియను కష్టతరం చేస్తుంది. ఇది శరీరంలో అధిక ప్రసరణను వదిలి కొవ్వు కాలేయానికి కారణమవుతుంది. ఇది ఆల్కహాల్-సంబంధిత కాలేయ వ్యాధితో సంబంధం కలిగి ఉంటుంది, ఇది అధిక ఆల్కహాల్ వినియోగం వల్ల కలిగే కాలేయ నష్టాన్ని సూచిస్తుంది.

**నరాల సమస్యలు :** ఏకాగ్రత, శ్రద్ధ, మానసిక స్థితి మరియు ప్రతిచర్యలతో సహా అనేక విధులకు బాధ్యత వహించే మెదడులోని రసాయనాలను ఆల్కహాల్ నెమ్మదిస్తుందని నిపుణులు నమ్ముతారు. ఆల్కహాల్ మెదడు యొక్క కమ్యూనికేషన్ మార్గాలతో జోక్యం చేసుకుంటుంది మరియు మెదడు కనిపించే మరియు పని చేసే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేసే మార్గాల్లో అస్పష్టమైన ప్రసంగం వంటి సంక్లిష్ట లక్షణాలకు దారి తీస్తుంది. మీ పాదాలు మరియు చేతుల్లో తిమ్మిరి మరియు జలదరింపు మరియు జ్ఞాపకశక్తి సమస్యలు భావోద్వేగాలను నియంత్రించలేకపోవడం వంటి దీర్ఘకాలిక సమస్యలకు దారితీయవచ్చు.

**ఆల్కహాల్ ప్యాంక్రియాస్‌ను ఎలా రక్షిస్తుంది :** అధిక ఆల్కహాల్ తీసుకోవడం వల్ల ప్యాంక్రియాస్ దెబ్బతింటుంది, ఫలితంగా ప్యాంక్రియాటైటిస్ వస్తుంది. ప్యాంక్రియాస్ అనేది జీర్ణ ఎంజైమ్‌లు మరియు హార్మోన్లను ఉత్పత్తి చేసే ఒక అవయవం, ఇది మీ శరీరం చక్కెరను (గ్లూకోజ్) ప్రాసెస్ చేసే విధానాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది, మాయో క్లినిక్ వివరిస్తుంది. ప్యాంక్రియాస్‌లో దీర్ఘకాలిక మంట కూడా ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

# రోజూ రాగి అంబలి డైట్‌లో ఉంటే లెక్కలేనన్ని లాభాలు



ఇటీవలి కాలంలో అందరికీ హెల్త్ కాన్షియస్‌నెస్ పెరిగింది. వివిధ రకాల ప్రకృతి వైద్య పద్ధతులని మళ్లీ ఆశ్రయిస్తున్నారు. పాతకాలం నాటి ధాన్యాల్ని తిరిగి డైట్‌లో భాగంగా చేసుకుంటున్నారు. పాతతరం తృణ ధాన్యాల్లో రాగులు, జొన్నలు, సజ్జలు అతి ముఖ్యమైనవి. ఇందులో ఇవాళ మనం తెలుసుకునేది రాగుల గురించి.

రాగులు పాతతరమైనా ఇప్పటికీ వాడుకలో ఉంది. కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల్లో రాగుల ఉపయోగం ఇప్పటికీ రాగి సంకటి, రాగి ముద్ద రూపంలో ఉంది. లేదా రోజూ వాకింగ్ లేదా వ్యాయామం పూర్తయ్యాక రాగి జావ తాగడం అలవాటుగా మారుతోంది. మొత్తానికి రాగులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాల పట్ల అందరిలో అవగాహన పెరుగుతోంది. రాగి సంకటి, రాగి ముద్ద లేదా రాగి అంబలి తాగడం వల్ల శరీరంలో వేడి తగ్గడమే కాకుండా శరీరానికి ఇన్‌స్టంట్ ఎనర్జీ లభిస్తుంది.

రాగుల్లో ఉండే ఎన్నో రకాల ప్రొటీన్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రాగి అంబలి రోజూ తాగే అలవాటుంటే ఇందులో ఉండే ఫైబర్, గ్లైసీమి యాతో బ్లడ్‌షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. శరీరంలో ఇన్సులిన్ నిల్వల్ని పెంచుతుంది. మరోవైపు ఇందులో ఉండే మినరల్స్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ కారణంగా రక్తంలో హిమోగ్లోబిన్ పెరుగుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కేన్సర్ కారకాల్ని, ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ఏజీయింగ్ ప్రక్రియను అరికడుతుంది.

ఇందులో ఉండే మెగ్నీషియం, పొటాషియం వల్ల గుండె సంబంధిత వ్యాదులు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో పెద్దమొత్తంలో ఉండే అమైనో యాసిడ్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని అరికడతాయి. ఎముకల సంబంధిత సమస్య లుండేవారికి రాగులు చాలా బలవర్ధకమైన ఆహారం. ఎందుకంటే ఇందులో కాల్షియం అధిక మొత్తంలో ఉంటుంది.

# అన్ని పండ్లు ఆరోగ్యానికి మంచివి కావా



శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో పండ్లు కీలకంగా ఉపయోగపడతాయి. అందుకే ఏ వైద్యుడైనా సరే రోజూ పండ్లు తినమని సూచిస్తుంటారు. ఒక్కొక్క ఫ్రూట్‌లో ఒక్కో రకమైన పోషకాలు నిండి ఉంటాయి. పండ్లను చాలా సందర్భాల్లో కంప్లీట్ ఫుడ్ అని కూడా అభివర్ణిస్తారు. అయితే కొన్ని రకాల పండ్లను మాత్రం ఉదయం వేళ తినకూడదంటున్నారు వైద్యులు. ఆశ్యర్యంగా ఉందా?


పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు చాలా వరకూ ఉంటాయి. వీటికి తోడు సీజనల్ ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఇంకా ప్రయోజనకరం. అందుకే సీజనల్ ఫ్రూట్స్ ఎప్పుడూ మిస్ కాకూడదంటారు. పండ్లు ఆరోగ్యానికి మంచివి కదా అనే కారణంగా చాలామంది ఉదయం పరగడుపున ఫ్రూట్స్ తింటుంటారు. కానీ కొన్ని రకాల పండ్లు ఉదయం వేళ పరగడుపున అస్సలు తినకూడదు. ఏయే పండ్లు పరగడుపున తినకూడదు, తింటే ఏమౌతుందో తెలుసుకుందాం.

వాస్తవానికి ఎన్ యాపిల్ ఎ డే కీప్స్ డాక్టర్ ఎవే అంటారు. ఆపిల్ అంత అద్భుతమైన పండు. కానీ ఇందులో ఉండే ఎసిడిక్ కంటెంట్ కారణంగా ఉదయం పరగడుపున తింటే కడుపు లైనింగ్‌పై ప్రభావం చూపిస్తాయి. ఫలితంగా అజీర్తి సమస్య ఉత్పన్నమౌతుంది. పండ్లు అన్నింటిలో అద్భుతమైందిగా భావించే బొప్పాయి కూడా పరగగడుపున తింటే కడుపు పాడవుతుంది. ఇక ఫైబర్ ఎక్కువగా ఉండే బెర్రీస్ ఆరోగ్యానికి మంచివి. కానీ పరగడుపున తినడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు.

సిట్రస్ జాతి పండ్లుగా పిలిచే నారింజ, బత్తాయి, నిమ్మ, ద్రాక్ష పండ్లను పరగడుపున తినడం వల్ల గుండెలో మంట, వికారం, వాంతులు వంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయి. అరటి పండును సాధారణంగా సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ప్రొటీన్ల పరంగా అంత మంచిది. కానీ ఇందులో ఫైబర్ వల్ల పరగడుపున తింటే అజీర్తి సమస్య ఏర్పడుతుంది. ఫైబర్ అనేది కడుపులో ఉండే యాసిడ్‌తో కలిసి గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు కారణమౌతుంది. అరటి పండ్లను అతిగా కూడా తీసుకోకూడదు.

టొమాటోల్లో ఎసిడిక్ కంటెంట్ ఎక్కువ. అందుకే పరగడుపున వీటిని తినకూడదు. స్టమక్ లైనింగ్ దెబ్బ తింటుంది. గుండెలో మంట, యాసిడ్ రిఫ్లక్స్ సమస్యలు ఏర్పడతాయి. కడుపులోని యాసిడ్ కాస్తా అన్న వాహికలో చేరితే ఛాతిలో మంట ఏర్పడుతుంది.

# మీ శరీరంలో ఈ మార్పులు కన్పిస్తే కిడ్నీవ్యాధి కావచ్చు



ఇటీవలి కాలంలో కిడ్నీ సమస్యలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. కారణం వివిధ రకాల ఆహారపు అలవాట్లు, డయాబెటిస్, కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు. కిడ్నీలు ఆరోగ్యంగా లేకపోతే మొత్తం శరీరంపై ఆ ప్రభావం పడుతుంటుంది. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకర స్థాయికి దారి తీస్తుంది. కిడ్నీలో సమస్య ఉంటే అసలు ఎలా తెలుస్తుంది?

రోజూ మనం తినే ఆహారం జీర్ణమయ్యేటప్పుడు వివిధ రకాల వ్యర్ధాలు, రసాయనాలు విడుదలవుతుంటాయి. వీటిని ఎప్పటికప్పుడు శరీరం నుంచి బయటకు తొలగించడం అవసరం. ఈ పని చేసేది కిడ్నీలే. అంటే కిడ్నీలు ఫిల్టర్ లా పనిచేస్తాయి. వ్యర్ధాల్ని ఫిల్టర్ చేసి మూత్రం ద్వారా బయటకు పంపిస్తుంది. రోజూ అదే పనిగా జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఆయిలీ ఫుడ్స్ తినడంతో పాటు మద్యపానం, ధూమపానం వంటి చెడు అలవాట్ల కారణంగా మూత్రపిండాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. జంక్ ఫుడ్స్ ను కిడ్నీలు కూడా సరిగ్గా ఫిల్టర్ చేయలేవు. దాంతో కిడ్నీల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఈ పరిస్థితి ఒకేసారి జరగదు. క్రమ క్రమంగా జరుగుతుంది కాబట్టి కిడ్నీలో సమస్య తలెత్తిందనే విషయం కూడా మనకు తెలియదు. దాంతో పరిస్థితి ప్రమాదకరమైనప్పుడు చేతులెత్తేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే కిడ్నీలో సమస్య ఏర్పడినప్పుడు శరీరంలో కొన్ని మార్పులు సంభవిస్తాయంటున్నారు వైద్యులు. ఈ మార్పుల్ని మీరు గుర్తించగలిగితే కిడ్నీలో సమస్య ఉందని అర్ధం చేసుకోవచ్చు.

ఎప్పుడైతే కిడ్నీలు వ్యర్థాల్ని సరిగ్గా ఫిల్టర్ చేయలేవో అప్పుడా వ్యర్థాలు చర్మం కిందపేరుకుపోతాయి. దాంతో చర్మంలో దద్దుర్లు, దురద మొదలవుతుంది. ఇది కిడ్నీ సమస్యకు సంకేతమే. ఊపిరి సరిగ్గా ఆడకపోవడం కూడా ఓ లక్షణమే. వ్యర్థాల్ని సరిగ్గా తొలగించకపోతే ఊపిరి తిత్తుల్లో చేరి శ్వాసకు ఇబ్బందిగా మారతాయి. ఊపిరితిత్తుల్లో స్వెల్లింగ్ రావచ్చు.

కిడ్నీల్లో సమస్య ఉంటే మొదటి మార్పు లేదా సంకేతం మూత్ర విసర్జనతోనే కన్పిస్తుంది. ఎందుకంటే కిడ్నీల సంబంధం నేరుగా మూత్రంతోనే ఉంటుంది. కిడ్నీలే మూత్రాన్ని తయారుచేసి బయటకు పంపిస్తాయి. కిడ్నీల్లో సమస్య ఏర్పడినప్పుడు మూత్రం సరిగ్గా రాదు. లేదా మూత్రం రంగు మారవచ్చు లేదా మూత్రం పోసేటప్పుడు మంట, నొప్పి ఉండవచ్చు. ఈ సంకేతాలు నిస్సందేహంగా కిడ్నీ సమస్య లక్షణాలే.

కిడ్నీల్లో సమస్య ఉంటే కాలి పాదాల్లో వాపు కచ్చితంగా కన్పిస్తుంది. ఎందుకంటే కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే హిమోగ్లోబిన్ తగ్గి ఆ ప్రభావం పాదాలపై కన్పిస్తుంది. మీకు తరచూ ఆకలి వేయకపోవడం ఉంటే అది కిడ్నీ సమస్యకు లక్షణం కావచ్చు. వ్యర్ధ పదార్ధాలు కడుపులో ఉండిపోయి ఆకలి వేయదు. కిడ్నీల్లో సమస్య ఉంటే వ్యర్ధ పదార్ధాలు లేదా విష రసాయనాలు మెదడుకు సైతం చేరుకుంటాయి. దాంతో ఏకాగ్రత తగ్గుతుంది. మూర్ఛ రోగం కూడా రావచ్చు.

# ముఖంపై అప్పుడప్పుడు వాపు వస్తోందా?



ముఖం అప్పుడప్పుడు వాచినట్లుగా అనిపిస్తోందా? ఆ వాపు ఎక్కువ సమయం ఉంటుందా? అయితే, జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే ఇది అనారోగ్యానికి అలారం బెల్ లాంటిందని చెబుతున్నారు. చర్మవ్యాధి నిపుణుల అభిప్రాయం ప్రకారం ముఖం వాయడానికి ప్రధానంగా మూడు కారణాలు ఉండవచ్చు. కొన్నిసార్లు నిద్ర నుండి మేల్కొన్న తర్వాత వాపు కొంత సమయం వరకు ఉంటుంది. నిద్రపోతున్నప్పుడు ముఖంపై ద్రవం పేరుకుపోవడం వలన ఇది జరుగుతుంది. బోర్లా పడుకునే వారి ముఖంలో ఈ వాపు సర్వసాధారణం. కానీ, వాపు ఎక్కువ సమయం ఇలాగే ఉంటే మాత్రం దానికి కొన్ని ఇతర కారణాలు ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి ముఖం వాపునకు కారణాలేంటి? దాని నివారణకు మార్గాలేంటి?

ముఖం మీద వాపు రావడానికి 3 ప్రధాన కారణాలు

1. **చర్మ అలెర్జీ :** చెడు ఆహారం వల్ల అలర్జీ రావచ్చు. దీని కారణంగా ముఖం మీద వాపు ఏర్పడుతుంది. దుమ్ము ధూళి పడటం, పెంపుడు జంతువుల చర్మం లేదా కొన్ని ఆహారాలు, కీటకాల కాటు వల్ల అలర్జీలు రావచ్చు. అలర్జీల వల్ల సైనస్‌లు కుచించుకుపోయి ముఖం ఉబ్బిపోవచ్చు.

2. **చర్మం స్థితిస్థాపకత కోల్పోవడం:** చర్మం స్థితిస్థాపకత కోల్పోవడం వల్ల కూడా ముఖం మీద వాపు వస్తుంది. పెరుగుతున్న వయస్సుతో, చర్మం స్థితిస్థాపకత తగ్గుతుంది, దీని కారణంగా రాత్రి సమయంలో ద్రవం పేరుకుపోతుంది. ముఖం మీద వాపు పెరుగుతుంది. దాన్ని ఆపడం కష్టం. ఎందుకంటే వయసు పెరిగే కొద్దీ చర్మం వదులుగా మారుతుంది. అయితే, చర్మం సహజ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడం ద్వారా కొంతవరకు చర్మాన్ని మృదువుగా చేయవచ్చు.

3. **అధిక ఉప్పు, మద్యం వినియోగం:** ఆల్కహాల్, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా ముఖం మీద వాపు వస్తుంది. చాలా సార్లు ఈ సమస్య సోడియం ఉన్న ఆహారాల వల్ల వస్తుంది. ముఖం మీద వాపు కూడా డీహైడ్రేషన్‌కు సంకేతం. ముఖ్యంగా మీరు ఉప్పు, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకున్నప్పుడు. డీహైడ్రేషన్ కారణంగా శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఈ కారణంగా, ముఖం మీద వాపు పెరుగుతుంది.

**ముఖం వాపు నుండి బయటపడే చిట్కాలు**

1. హైడ్రేటెడ్‌గా ఉండటానికి రోజంతా వీలైనంత ఎక్కువ నీరు త్రాగాలి. హైడ్రేషన్ శరీరం నుండి అదనపు ద్రవాన్ని బయటకు పంపడం ద్వారా వాపును తగ్గించడంలో సహాయ పడుతుంది.

2. ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం మానుకోండి. ఎందుకంటే అధిక సోడియం స్థాయిలు శరీరంలో ద్రవాలు నిలిచిపోవడానికి సహాయపడుతాయి.

3. పడుకునేటప్పుడు మీ తల పైకి ఉండేలా ఒకటి కంటే ఎక్కువ దిండులను వాడొచ్చు. ఇలా చేయడం వలన కణజాలంలో ద్రవం పేరుకుపోదు. వాపు ఏర్పడదు.

4. ఉదయాన్నే కొంత సమయం పాటు ముఖం చల్లబరచడం వల్ల వాపు నుండి ఉపశమనం పొందవచ్చు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

# దేశ చరిత్రలోనే ప్రజాస్వామ్యం అపహాస్యం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలాగ 141 మంది రాజ్యసభ, పార్లమెంట్ సభ్యులను సస్పెన్షన్‌కు గురిచేయడం సిగ్గుచేట్కైన విషయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. బుధవారం ఉదయం 10గంటలకు విశాఖలోని జగదాంబ జంక్షన్ సిఐటియూ కార్యాలయంలో సిపిఎం విశాఖపట్నం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడుతో కలసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య ఖూనిపై రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన వైఎస్సార్‌సిపి, తెలుగుదేశం ఎంపీలు కనీసం స్పందించకపోవడం దారుణమైన విషయమని ఆయన అన్నారు. వైసిపి పూర్తిగా బిజేపితో అంటకాగుతోందన్నారు. ఏపిలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్నా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్‌లో కేంద్ర బిజెపి నిరంకుశత్వం రాజ్యమేలుతుంటే మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. బుధవారం సాయంత్రం విజయనగరం సమీపంలోని పోలిపల్లిలో జరిగే టిడిపి యువగళం సభలోనైనా టిడిపి నేతలు పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వ అప్రజాస్వామిక పోకడలపై గళమెత్తాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రెండు పార్టీలు బిజెపి యెడల తటస్థంగా ఉన్నామని చెబుతూనే బిజేపికి పార్లమెంట్‌లో మద్దతునిస్తున్నాయన్నారు. కనీసం ఈ రాష్ట్రంలో విశాఖ ఉక్కును కాపాడడానికి, పోలవరం నిర్వాసితులకు



ప్యాకేజీ సాధించడానికి ఈ రెండు పార్టీలు కృషిచేయాలని, రెండు రోజుల్లో ఈ 2 పార్టీలు తమ స్పందనను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిరంకుశ చర్యలకు నిరసనగా ఈనెల 22న దేశ వ్యాప్తంగా ఇండియాలోని అన్ని పార్టీలు కలసి నల్లజెండాలు, నల్ల బెలూన్లతో నిరసనలు తెలియజేస్తామని ఆయన వెల్లడిరచారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి, తెలుగుదేశం,జనసేనలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేసారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నిర్వహించే చర్చలు, సంప్రదింపులకు స్టేక్ హోల్డర్లంటూ జిందాల్‌ను పిలవడమేమిటని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్‌కు స్టేక్ హోల్డర్‌లు కార్మికులేనని అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లోని 3వ బ్లాస్ట్ ఫర్నేస్‌ను సెయిల్ ద్వారా ప్రారంభింపజేయాలని, ఎన్ఎండిసి ద్వారా గనులు ఇప్పించే పని తక్షణమే కేంద్ర ప్రభుత్వం చేయాలని అందుకు రాష్ట్ర ఎంపీలంతా పార్లమెంట్‌లో గళమెత్తాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలు, ఇతర విద్యాశాఖ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని చేస్తున్న సమ్మె, నిరసనలను విరమింపజేసే బాద్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. అక్కచెల్లెమ్మలంటూనే అంగన్‌వాడీ సెంటర్ల తాళలు పగలగొట్టి అంగన్‌వాడీల గుండెలను పగలగొట్టే విధానాన్ని జగన్ తీసుకున్నారని ఎద్దేవా చేశారు. అంగన్‌వాడీ యూనియన్‌తో ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పంటలు నష్టపోయి రైతులుంటే ఎంత నష్టం జరిగిందో గణనకు రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులను నియమించకుండా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగుల గొట్టే బాధ్యతను అప్పగించే చర్యకు జగన్ సిగ్గుపడాలన్నారు. మూసివేసిన షుగర్ ప్యాక్టరీలను తెరిపిస్తామని జగన్ హామీ ఇచ్చారు అయినా నేటికి తెరవలేదు. ఉపాధి పోయి కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. వెంటనే షుగర్ ప్యాక్టరీలను తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలి. కాకినాడలో బల్క్‌డగ్స్ సంస్థలు ఏర్పాటు చేసి వాటి విషపదార్ధలను పైపులు ద్వారా సముద్ర జలాలలోకి విడిచిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని దీని వలన మత్స్య సంపదకు నష్టం జరిగి 10వేలమంది మత్స్యకారులు ఉపాధి కొల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. దీనిపై ప్రభుత్వం పునరాలించాలని డిమాండ్ చేసారు.

## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూ షెడ్యూల్ విడుదల

### మొత్తం ఎంత మంది ఎంపికయ్యారు?

सत्यमेव जयते

UPSC

**ఢిల్లీ:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ 2023 ఇంటర్వ్యూ తేదీలు విడుదలయ్యాయి. మెయిన్స్‌కు హాజరైన అభ్యర్థులు ఇంటర్వ్యూకి వెళ్లవల్సి ఉంటుంది. వచ్చే ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 16 వరకు మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూకి ఎంపికైన అభ్యర్థుల రోల్ నంబర్, ఇంటర్వ్యూ తేదీ, సమయం వివరాలను యూపీఎస్సీ ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఇ-సమన్ లెటర్లు త్వరలోనే వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు యూపీఎస్సీ తన ప్రకటనలో పేర్కొంది. కాగా ఈ ఏడాది సెప్టెంబర్ 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సివిల్స్ మెయిన్స్ పరీక్షల నిర్వహించగా, ఈ పరీక్ష ఫలితాలు డిసెంబర్ 8న విడుదలైన విషయం తెలిసిందే. మెయిన్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు పర్సనాలిటీ టెస్ట్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ, రిజర్వేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

# ఇంధన పొదుపు సామాజిక బాధ్యత

### ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున పిలుపు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇంధనాన్ని పొదుపు చేయడం మనందరి సామాజిక బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరిగిన జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆర్.కె బీచ్ లోని వైఎంసీఏ వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఏపిఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఆధ్వర్యంలో 'సేవ్ ఎనర్జీ సేవ్ ది నేషన్' అనే నినాదంతో కాళీమాత టెంపుల్ నుంచి వైఎంసీఏ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. నెడ్ క్యాప్ మాజీ చైర్మన్ కె.కె.రాజు, ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృధ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఏ.వి.వి.సూర్యప్రతాప్, సిజీఎం ఓ. సింహాద్రి, ఎస్ఈ ఎల్. మహేంద్రనాథ్, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు.

ర్యాలీ ముగిసిన అనంతరం వైఎంసిఏ వద్ద ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఇంధన పొదుపులో ఆంధ్రప్రదేశ్ ఎంతో పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో అవగాహన పెరిగి విద్యుత్ పొదుపును పాటిస్తున్నారని ప్రసంశించారు. విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు వారికి విద్యుత్ పొదుపుపై నిరంతర కార్యక్రమాలు నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. 5 స్టార్ రేటెడ్ విద్యుత్



ఉపకారణాలు వినియోగం ద్వారా విద్యుత్‌ను మరింత పొదుపు చేయవచ్చన్నారు. ప్రభుత్వ సంస్థలు సోలార్ ప్లాంట్లను ఎక్కువగా ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాయన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రసంశాపత్రాలతో పాటు బహుమతులను అందజేశారు.

**ఇంధన వనరులను వృథా చేయరాదు**

విద్యుత్ శాఖ సిఎండి పృథ్వీతేజ్ మాట్లాడుతూ భావితరాల అవసరాల దృష్ట్యా ఇంధన వనరులను వృథా చేయరాదని, ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేస్తే రెండు యూనిట్లను ఉత్పత్తి చేసిన వారమవుతామని పేర్కొన్నారు. 5స్టార్ రేటెడ్ విద్యుత్ ఉపకరణాలను వినియోగించడం ద్వారా విద్యుత్ ఆదా చేయడంతో పాటు విద్యుత్ బిల్లు ఖర్చు కూడా తగ్గించుకోవచ్చన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్లలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సులు, ర్యాలీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఇంధన పొదుపుపై విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను పెద్దఎత్తున నిర్వహించారని అధికారులను ప్రసంశించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రసంశా పత్రాలతో పాటు బహుమతులను జిల్లా కలెక్టర్‌తో కలిసి అందజేశారు.

అనంతరం నెడ్ క్యాప్ మాజీ చైర్మన్ కె.కె.రాజు మాట్లాడుతూ సహజవనరులు తగ్గుతున్న తరుణంలో ఉన్న వనరులనే సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పొదుపు వలన విద్యుత్ ఆదా కావడమే కాకుండా ఖర్చు తగ్గుతుందని, అలాగే స్టార్ రేటెడ్ గృహోపకరనాలు వినియోగం ద్వారా విద్యుత్ మరింత ఆదా అవుతుందని అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో సి.జి.ఎం. సింహాద్రి, ఏపిఈపిడిసిఎల్ డైరక్టర్లు రమేష్ ప్రసాద్, ప్రతాప్, చంద్రం, ఎస్.ఈ. ఎల్. మహేంద్రనాథ్, విద్యుత్ ఉద్యోగులు, యువతీ యువకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో ప్రయాణిస్తున్న వృద్ధమహిళ అరెస్ట్

### పోలీసుల విచారణలో నివ్వరపోయే నిజాలు




ఏంటి వినడానికి విచిత్రంగా ఉందా 65ఏళ్ల వయస్సులో ఒక వృద్ధ మహిళా పోలీసులకు సవాల్ విసరడం ఎంటి అనుకుంటున్నారా. అవును నిజమే ప్రయాణికురాలిగా నటిస్తూ బస్సుల్లో తిరిగే ఈ వృద్ధురాలి పేరు ముత్యాలమ్మ. వయసు 65 సంవత్సరాలు. సేదతీరాల్సిన వయస్సులో దొంగతనాలు చేస్తూ అటు ఆర్టీసి అధికారులకు ఇటు పోలీసులకు ముచ్చెమటలు పట్టించారు. వరుస దొంగతనాలు చేస్తూ అటు ప్రయాణికులకు సైతం కంటి మీద కునుకు లేకుండా చేశారు.

బస్సులో ప్రయాణికురాలిగా ప్రయాణిస్తూ తోటి ప్రయాణికులు ఆదమరచి నిద్రపోతున్న వేళ వారి దృష్టి మరిల్చి నగలు డబ్బుతో ఉడాయిస్తున్నారు ముత్యాలమ్మ. దీంతో బంగారం పోయిందన్న ఫిర్యాదులు వెల్లువెత్తాయి. బస్సులో ప్రయాణించి తమ వస్తువులను పోగొట్టుకున్న బాధితులు పోలీసు స్టేషన్‌కు క్యూ కట్టారు. దీంతో నిఘా పెంచిన పోలీసులు ముత్యాలమ్మను అరెస్ట్ చేశారు. ఆమెను విచారణ చేయగా మొత్తం వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

భీమవరంకు చెందిన ముత్యాలమ్మ బస్సుల్లో ప్రయాణికుల బంగారమే టార్గెట్‌గా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల వరుసగా బస్సులో దొంగతనాలు జరుగుతుండటంతో నిఘా పెట్టిన పోలీసులు ముత్యాలమ్మను అరెస్ట్ చేశారు. ఆమెపై పెట్టిన కేసులను చూస్తే నివ్వెర పోవాల్సిందే. ముత్యాలమ్మ ఒక్క విజయవాడలోనే కాకుండా 6 జిల్లాల పరిధిలో వందల కొద్ది దొంగతనాలు చేసిందనీ మొత్తం 50కి పైగా కేసులు ఉన్నాయని విచారణలో తేలింది. దీంతో ఆమెను చూసి పోలీసులే అవాక్కయ్యారు.

దొంగతనాలు చేసే ముత్యాలమ్మ వృద్ధురాలు కావడం పైగా అమాయకంగా ఉండటంతో దొంగతనం జరిగినా, దొంగ పక్కనే ఉన్నా ప్రయాణికులు ఎవ్వరూ గుర్తించలేరన్న ధీమాతో దొంగతనాలను వృత్తిగా మార్చుకున్నారు. ఇప్పటి వరకు అనేక దొంగతనాలకు పాల్పడి పోలీసులకు పట్టుబడకుండా తప్పించుకొని తిరుగుతున్న ముత్యాలమ్మను విజయవాడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక చోరీ కేసులో అనుమానితురాలిగా అదుపులోకి తీసుకోవడంతో మొత్తం దొంగతనాల వ్యవహారం బయటపడింది.

## జవహర్ నవోదయలో ఆరోగతరగతి ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదల



**ఢిల్లీ:** జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా ఉన్న పలు పరీక్ష కేంద్రాల్లో జనవరి 20న ఎంపిక పరీక్ష 2024కు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఈ ప్రవేశ పరీక్షకు హాజరుకానున్నారు. జేఎన్‌వీల్లో 6వ తరగతి సీట్ల భర్తీకి జూన్ నుంచి ఆగస్టు వరకు దరఖాస్తులు చేసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థి రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో పాటు క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**ఆర్‌బీఐ అసిస్టెంట్ మెయిన్స్ అడ్మిట్ కార్డులు విడుదల:** ఈ అడ్మిట్ కార్డులను వెబ్‌సైట్ నుండి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసి స్టెంట్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి మెయిన్ రాత పరీక్షల అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయి. ఆర్బీఐ ప్రిలిమినరీ పరీక్ష నవంబర్ 18, 19 తేదీల్లో జరిగిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలు ఇటీవల వెల్లడయ్యాయి. ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మెయిన్స్ రాసేందుకు అర్హత సాధిస్తారు. వారంతా డిసెంబర్ 31న నిర్వహించే మెయిన్స్ పరీక్షకు హాజరు కావచ్చు. కాగా ఈ నోటిఫికేషన్ కింద దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఆర్‌బీఐ శాఖల్లో 450 అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులను ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామినేషన్, లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులు దేశవ్యాప్తంగా ఉన్న ఆర్‌బీఐ శాఖల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. నెలకు రూ.20,700 నుంచి రూ.55,700 జీతంగా చెల్లిస్తారు.

## జగదీష్ నాయకత్వంలో పెద్ద ఎత్తున పోలిపల్లి బయలుదేరిన తెలుగుదేశం శ్రేణులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ముగింపు సందర్భంగా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో జరుగు భారీ బహిరంగ సభకు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో 8 బస్సులు 20 కార్లు 12 వ్యాన్‌లలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అనుబంధ సంస్థ విభాగాల నాయకులు, ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ కార్మికులు వివిధ గ్రామాల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయము నుండి నాగ జగదీష్ జెండా ఊపి ప్రారంభించారు. చంద్రబాబు, లోకేష్‌ల నాయకత్వం వర్ధిల్లాలి తెలుగుదేశం పార్టీ జిందాబాద్, నాగ జగదీష్ నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో తెలుగుదేశం పార్టీ జెండాలు పట్టుకొని ఉత్సాహంగా పోలిపల్లికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్ మల్ల గణేష్ ,బోడి వెంకటరావు, కాంద్రేగుల సత్యనారాయణ, మామిడి చిన్నారావ్, పిల్లా తారకేశ్వర రావు శ్రీను, రాజు, పొలిమేర నాయుడు, కొమ్మర్తి నారాయణ, విల్లూరి రమణ బాబు పెట్ల సత్యనారాయణ, బుద్ధ లక్ష్మి అప్పారావు, సారిపల్లి శ్రీనివాసరావు, యలమంచిలి బంగార్రాజు, పెంటకోట వెంకటరమణ, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ క్షీర విప్లవ పితామహుడు

## ఆడారి తులసిరావు విగ్రహ ప్రతిష్ఠ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర కురియన్, పాడి రైతుల పెన్నిధి, రైతు బాంధవుడు, అజాతశత్రువు, 36 సంవత్సరాలు ఏకధాటిగా విశాఖ డెయిరి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన ఉత్తరాంధ్ర రైతు బాంధవుడు తులసిరావు. ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినా, నిత్యం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారని, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. విశాఖ డెయిరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆడారి తులసీరావు 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆనంద్, ఎలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ రామదేవి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. పాడి రైతుల జీవితాలలో వెలుగు నింపిన విశాఖ డెయిరీ సేవలు చిరస్మరణీయం ఉంటాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరి బోర్డు డైరెక్టర్లు, ఉమ్మడి జిల్లాలలో గల పాల సంస్థల అధ్యక్షులు, పాలకవర్గాలు, పాడి రైతులు, తులసి రావు అభిమానులు పాల్గొన్నారు.

## 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన అయ్యప్ప స్వాములు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం గ్రామంలో ఇటీవల అయ్యప్ప దీక్షలో ఉండగా అకస్మాతుగా మరణించిన ఈశ్వరరావు స్వామి కుటుంబానికి గురుస్వామి కూంద్రపు శ్రీను ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప పీఠం తరుపున 15 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కుష్టు వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఎస్పీ కె.వి.మురళీకృష్ణతో కలిసి జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈనెల 27వ తేదీ నుండి జనవరి 12వ తేదీ వరకు కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం జరుగుతుందని ఈ వ్యాధి లక్షణాలు ఉంటే సర్వే చేసే ఆరోగ్య కార్యకర్తలకు తెలియ జేయాలని చెప్పారు. ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రథమ స్థాయిలోనే చికిత్స చేయించుకుంటే వ్యాధి వెంటనే తగ్గిపోతుందని చెప్పారు. ఆరోగ్య కార్యకర్తల ద్వారా వ్యాధి లక్షణాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్వో డాక్టర్ ఎ.హేమంత్, నర్సీపట్నం ఎమ్మెల్యే పి.ఉమా శంకర్ గణేష్, డి ఎల్ ఓ డాక్టర్ ఎం ఎస్ వి కే బాలాజీ, డిఎస్ఎమ్ఓ డాక్టర్ కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రత్నాకర్ సొంత నిధులతో పాఠశాలకు మరమ్మతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కసింకోట మండలం, నర్సింగబిల్లి, చింతల పాలెం గ్రామాలలో అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, ఉపాధ్యాయుల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు లో భాగంగా రెండో విడతలో ఈ పాఠశాలకు నిధులు మంజూరయ్యాయని పనులు చాలా వరకు పూర్తయ్యాయని కొన్ని అనివార్య కారణాల వల్ల నిధులు రావడం ఆగినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సునీత రత్నాకర్ దృష్టికి తీసుకువచ్చారు. దానికి రత్నాకర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్న కారణంగా పాఠశాలలో కొన్ని మరమ్మత్తులను విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తన సొంత నిధులు 50వేల రూపాయలను వెచ్చించి త్వరలో బాగు చేయిస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారిపై ఉన్న నరసింగపల్లి జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నందున తరచూ ఏక్సిడెంట్లు అవుతున్నాయని ప్రజలు శ్రీ దాడి రత్నాకర్‌కి విన్నవించారు. దీనితో సి.ఐ రవి కుమార్‌తో ఫోన్లో మాట్లాడి కానిస్టేబుల్‌ని ఏర్పాటు చేస్తానని చెప్పారు. అలాగే మెయిన్ జంక్షన్ వద్ద రాత్రి పూట లైటింగ్ లేక చాలా మంది ఇబ్బందులు పడుతున్నట్టు తెలియజేయడంతో తన సొంత నిధులతో లైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి ప్రసాద్, గ్రామ సర్పంచ్ కోనా నాగేశ్వరరావు, గొబ్బూరు సర్పంచ్ మళ్ళ గోపి, చంద్రపాలెం సర్పంచ్ కొట్నీరాము, వేగి దొరబాబు, జి.లోవ అప్పారావు, కోనా సోము నాయుడు, జి. లోవ అప్పారావు, గొంతిన నూకేశ్వరరావు, ఎస్వీ నాగేశ్వరరావు, బెజవాడ రాజు, ఎస్ నూకరాజు, సూరిబాబు, కె రమణ, జి మురళి, భాస్కర్, ఆర్ కుమార్, మళ్ళ శ్రీను, బాలకృష్ణ, కే.సత్యనారాయణ, వి.చిన్నమ్మలు, షేక్ శ్రీను, పి. సురేష్ కుమార్, ఎస్ నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాసినోలో బెదిరింపులు-తెలుగు సంతతి విద్యార్థి అరెస్ట్



ఇటీవల కాలంలో విదేశాల్లో తెలుగు సంతతి విద్యార్థులకు, భారతీయ విద్యార్థులకు సంబంధించిన వార్తలు కాస్త ఎక్కువగానే వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమమో తాజాగా యూఎస్ లో మాస్టర్స్ చేస్తున్న తెలుగు సంతతికి చెందిన ఒక విద్యార్థి క్యాసినోలో ఒక వ్యక్తిని బెదిరించిన కేసులో అరెస్టయ్యాడు. దీనికి సంబంధించిన విచారణలో మరో వారం రోజుల్లో జరగనుంది.

జేబులో తుపాకీ ఉందని చెబుతూ క్యాసినోలో వృద్ధుడిని బెదిరించినందుకు తెలుగు మూలాలకు చెందిన మాస్టర్స్ విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే చట్టపరమైన కారణాల వల్ల అతడి పేరు, వివరాల వంటి గుర్తింపును గోప్యంగా ఉంచినట్లు చెబుతున్నారు. క్యాసినోలో ఇతడు ఎక్కువ మొత్తాన్ని కోల్పోయాడని, ఆ సమయంలోనే బెదిరింపులకు దిగాడని నివేదించబడింది.

క్యాసినో స్మోకింగ్ ఏరియాలో చోటు చేసుకున్న ఈ ఘటనలో సదరు విద్యార్థి తన వద్దకు వచ్చి డబ్బు డిమాండ్ చేస్తూ ఆయుధాలు కలిగి ఉన్నాడని చెప్పాడని తెలిపాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫోన్ చేశాడు. దీంతో హుటా హుటిన అక్కడకు చేరుకున్న పోలీసులు ఆ విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు.

అలా అదుపులోకి తీసుకున్న అనంతరం అతడిని విచారించగా, అతడి వద్ద ఎలాంటి తుపాకీ కనిపించలేదని తెలుస్తుంది. కేవలం ఆయుధం ఉందని చెబుతూ మాత్రమే బెదిరింపులకు దిగి ఉండొచ్చని అంటున్నారు. దీనికి సంబంధించిన కోర్టు విచారణ ఈ నెల 28వ తేదీన జరగనుంది.

## 47, 55 వార్డులలో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధి ప్రజలకు మౌలిక వసతులతో పాటు సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వం అందిస్తోందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. 47వ వార్డు కప్పరాడలో సిసి రోడ్లు, కాలువలు, ఇతర పనుల నిర్మాణానికి సుమారు 1.34 కోట్ల రూపాయలు వెచ్చించామని, అలాగే 55వ వార్డు పరిధిలో ధర్మానగర్, తిక్కవానిపాలెంలో 73 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు, ఎస్ డబ్ల్యూ కాలువలు తదితర పనులకు శంకుస్థాపనలు చేసామని తెలిపారు. విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, అలాగే సంక్షేమ పథకాలు మౌలిక వసతులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల కంటే ముందే ఉందని తెలిపారు. ప్రజలకు జివిఎంసి తరపున అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అందులో ముఖ్యంగా ప్రజలకు తాగునీరు, విద్యుత్ దీపాల నిర్వహణ, పారిశుధ్యం, రోడ్లు కాలువలు, కూడళ్ళ అభివృద్ధి బస్బేలు పార్కుల నిర్వహణ మొదలైంది అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కశింకోటలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కశింకోటలో ఒకరోజు ముందుగానే ప్రారంభమయ్యాయి. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ వేడుకలలో మంత్రి అమర్నాథ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ చేశారు. జగన్మోహన్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని, ప్రజాపాలనలో మరింత ఖ్యాతి గడించాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలులోకి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు మంత్రి అమర్నాథ్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కొత్త ఆరోగ్యశ్రీ విధానంలో వైద్య ఖర్చులు 25 లక్షల రూపాయలు వరకు పెంచారు అని తెలియజేశారు. రాష్ట్రంలో 90 శాతం మంది ఆరోగ్యశ్రీని వినియోగించుకుంటున్నారని, మరో ఐదు శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం వైద్య సదుపాయాలు కల్పిస్తోందని అమర్నాథ్ పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన చారిత్రాత్మకమైన పథకం ఆరోగ్యశ్రీ అని, దేశంలో మరెక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ సగార్వంగా చెప్పారు. గతంలో 1000 రోగాలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స లభించేదని, ఇప్పుడు వీటిని 3500కు పెంచాలని ఆయన తెలియజేశారు. కరోనా సమయంలో కూడా కోవిడ్‌కు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అలాగే క్యాన్సర్ వ్యాధి నయం చేసుకోవడానికి గరిష్టంగా 30 లక్షల రూపాయలు ప్రభుత్వం సమకూరుస్తుందని చెప్పారు. కిడ్నీ, హార్ట్, లివర్ మార్పిడికి కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ప్రజల ఆరోగ్య విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలను ప్రజలు గుర్తించి ఆయనకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.



## 23న అనకాపల్లిలో 'ఈ-కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ'పై సదస్సు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, అనకాపల్లి మండల కన్సూమర్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శ్రీగౌరీ గ్రంథాలయంలో ఈ నెల 23న ఉదయం 10 గంటలకు 'ఈ-కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ' అంశంపై అవగాహన సదస్సు జరగనుందని ఫెడరేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగ దారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యురాలు సి.హెచ్.వి. సూర్యభాస్కరమ్ హాజరవుతారని ఆయన చెప్పారు. ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కార మార్గాలు, హాల్‌మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత, తూనికల్లో తేడాలు, కొలతల్లో మోసాలు, వినియోగదారుల రక్షణ చట్టం లక్ష్యాలు, ప్రయోజనాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. సదస్సుకు స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొన వచ్చున్నారు. పూర్తి వివరాలకు 9247166511 నెంబరును సంప్రదించాలని కాండ్రేగుల వెంకటరమణ ఆ ప్రకటనలో చెప్పారు.

## ఉన్నత చదువుల్లో మరెందరికో మీరు స్ఫూర్తికావాలి



**విజయనగరం:** కష్టపడి చదివి మంచి విశ్వవిద్యాలయాలు, ప్రపంచ స్థాయి విద్యాసంస్థల్లో సీటు సంపాదిస్తే వారి ఉన్నత చదువులకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఆటంకంగా ఉండ కూడదని, తమ చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనే ధైర్యం విద్యార్థుల్లో కలిగించే ఉద్దేశ్యంతోనే జగనన్న విదేశీ విద్యాదీవెన పథకాన్ని చేపట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. విదేశాల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి వర్గాల కుటుంబాల విద్యార్థుల స్ఫూర్తితో మరింతమంది విదేశీ విద్యకు అర్హత సాధించే దిశగా, ఆయా టాప్ ర్యాంకింగ్ విశ్వ విద్యాలయాలు, విద్యాసంస్థల్లో సీట్లు సాధించే కృషిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఉన్నత చదువులు పొందిన విద్యార్థులు తాము ఉన్నత శిఖరాలకు చేరిన తర్వాత మన రాష్ట్రాన్ని గుర్తుంచుకొని, ఇక్కడి వారికి ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం చేయాలన్నారు. విదేశీ విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం విడుదల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ తన క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించి అఖిల భారత సర్వీసుల్లో చేరాలనే ఉద్దేశ్యంతోనే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్టు చెప్పారు. ప్రిలిమినరీ పరీక్ష ఉత్తీర్ణత సాధించి మెయిన్‌కు అర్హత సాధించిన వారికి రూ.1 లక్ష, మెయిన్ పరీక్ష ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు వెళ్లేవారికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.

జగనన్న విదేశీ విద్యా దీవెన కింద జిల్లాలోని ఆరుగురు విద్యార్థుల విదేశీ విద్యకోసం రూ.64.54 లక్షలు, సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఉత్తీర్ణులై మెయిన్ పరీక్షకు హాజరవుతున్న ఆరుగురు అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ.1 లక్ష వంతున రూ.6 లక్షలు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అనంతరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, డిసిసిబి ఛైర్మన్ వేచలపు చినరాము నాయుడు, డి.సి.ఎం.ఎస్.ఛైర్మన్ అవనాపు భావన, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బి.రామానందం, గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్, బి.సి.సంక్షేమ సహాయ అధికారి యశోదనరావు తదితరులు పాల్గొన్నారు.

**పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఉద్దేశ్యం**

పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విదేశీ విద్యాదీవెన పథకాన్ని చేపట్టారని జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు అన్నారు. పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక పరిస్థితి ఆటంకం కాకూడదన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఒక్కో విద్యార్థి చదువుపై రూ.90 లక్షల వరకు యీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తూ పేద విద్యార్థుల ఉన్నత విద్య కలలను సాకారం చేస్తోందన్నారు. పేద విద్యార్థులకు ఎంతో ఖరీదైన ఉన్నత విద్య అవకాశాలను కల్పిస్తూ వారి పాలిట ముఖ్యమంత్రి జగన్ దైవస్వరూపుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి జిల్లాలోని విద్యా ర్థుల తల్లిదండ్రుల తరపున కృతజ్ఞ తలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.

సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమవు తున్న నిరుపేద కుటుంబాల అభ్యర్థులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించి వారు ఎంతో విశ్వాసంతో పరీక్షలు రాసేందుకు తగిన అవకాశాలు కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి దేనని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేయని ఇటువంటి పథకాలను మన రాష్ట్రంలోనే అమలు జరుగుతున్నాయంటే మన రాష్ట్ర విద్యార్థుల అదృష్టమని అన్నారు.

## రూ. 6,600 కోట్ల మోసంలో ముంబై మహిళ అరెస్ట్




ట్రెండ్ మారింది. ప్రస్తుతం బిట్ కాయిన్ మోసాలు తెరపైకి వస్తున్నాయి. పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించడం, అనంతరం గాయబ్ అవ్వడం పలువురు మోసగాళ్లకు అలవాటుగా మారిపోతుంది! ఈ సమయంలో ఇదే విధంగా బిట్ కాయిన్‌లో పెట్టుబడులు పెడితే భారీ ఎత్తున లాభాలు వస్తాయని ఆశచూపి కోట్ల రూపాయలు వసూలు చేసిన ముంబైకి చెందిన ఒక మహిళను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం వైరల్‌గా మారింది.

ఈడీ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ముంబైకు చెందిన "వేరియబుల్ ప్రైవేట్ లిమిటెడ్" అనే సంస్థకు సింపీ భరద్వాజ్ ఆమె భర్త అజయ్ భరద్వాజ్ తోపాటు అమిత్ భరద్వాజ్, మహేందర్ భరద్వాజ్, వివేక్ భరద్వాజ్ అనే వ్యక్తులు ప్రమోటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ సంస్థ నిర్వహిస్తోన్న 'గెయిన్ బిట్ కాయిన్ పోంజీ స్కీం"లో భాగంగా బిట్ కాయిన్‌లో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపి ఏజెంట్ల ద్వారా డబ్బులు వసూలు చేయడమే.

ఈ క్రమంలో మల్టీ-లెవల్ మార్కెటింగ్ చేసి ముంబై, ఢిల్లీ నగరాల్లో ప్రజల నుంచి సుమారు రూ.6,600 కోట్లు వసూలు చేశారు. ఈ సంస్థ మోసాలపై ఢిల్లీ, ముంబైలలో పలువురు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు వీరు వసూలు చేసిన మొత్తాన్ని విదేశాల్లోని పలు సంస్థల ఖాతాలకు మళ్లించి, ఆ డబ్బుతో ఆయా దేశాల్లో పెద్ద ఎత్తున స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు గుర్తించారని తెలిపారు.

ఈ క్రమంలో ఢిల్లీ, ముంబైలలోని సంస్థ ప్రమోటర్ల నివాసాలు, ఆఫీసుల్లో సోదాలు నిర్వహించగా ఈ సోదాల్లో ఖరీదైన మూడు లగ్జరీ కార్లు, రూ.18.91 లక్షల డబ్బు, రూ.69 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసినట్లు ఈడీ తెలిపింది. ఈ కేసులో సింపీ భరద్వాజ్ ను డిసెంబరు 17న ముంబయిలో అరెస్టు చేసి, కోర్టులో ప్రవేశ పెట్టగా డిసెంబరు 26 వరకు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతించింది. మిగిలినవారు పరారీలో ఉన్నట్లు ఈడీ తెలిపింది.

# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం : కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** భారత ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలో ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, కాకినాడ ఆర్డీఓ ఇట్ల కిషోర్ ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా తిమ్మాపురం నుండి ఏపీఎస్పి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యువజన సంఘాలు, ఉద్యోగులు, కళాశాలల విద్యార్థులు ఓటరు చైతన్య నినాదాలతో, ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కిషోర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు దేశ భవితను, ప్రగతిని నిర్దేశించే బలమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి, విజ్ఞత, బాధ్యతలతో వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికలలో పోలింగ్ శాతం కేవలం 60 నుంచి 70 శాతం మాత్రమే నమోదు అవుతోందని, ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చైతన్య పరచడానికి భారత ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఓటు హక్కు వినియోగం పట్ల యువత నిర్లిప్తత విడనాడాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ర్యాలీ అనంతరం సర్పవరం జంక్షన్‌లో ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగం పట్ల ప్రజలను చైతన్య పరుస్తూ మానవ హారం ఏర్పాటు చేసి ఓటరు ప్రతిజ్ఞ చేపట్టారు.

ఈ కార్యక్రమంలో రూరల్ తహసిల్దార్ మురార్జీ, కరప తహసిల్దార్ పి శ్రీనివాస రావు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ సురేష్, బూత్ స్థాయి అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, కాలేజీ విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# విద్యుత్ ఆదాపై క్షుణ్ణమైన అవగాహన కలిగించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విద్యుత్‌ను పొదుపుగా వాడే చిట్కాలను గూర్చి గ్రామీణ ప్రాంతంలో కూడా పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలలో ముగింపు సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ ఆదా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యుత్ శక్తి అవసరాలు పెరుగుతూ పల్లెలలో కూడా వేగంగా విస్తరించి నందున విద్యుత్ పొదుపు చేయడంలో గృహోపకరణాల వినియోగంలో గ్రామీణ గృహిణులకు అవగాహన కల్పించాలన్నారు. లఘు పరిశ్రమలు, బోర్లు, వ్యవసాయ పరికరాలులైన వాటిపై ఉపయోగించే వినియోగదారుల వారీగా ఆయా యంత్రాలను తక్కువ విద్యుత్తు ఖర్చు అయ్యేలా ఏ విధంగా వినియోగించాలో వివరించాలన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్యుత్ ప్రాముఖ్యం గూర్చి భవిష్యత్తు అవసరాలకు, మానవ మనుగడకు విద్యుత్ ఎంత అవసరమో తెలయజేలన్నారు. ఎస్.ఈ. మహేంద్ర నాథ్‌తో మాట్లాడుతూ విద్యుత్తు ఆదా చేసే బోర్లు యంత్రాల పై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తున్నదని తెలిపారు. ఏసీలు, ఇస్త్రీ పెట్టెలు, గ్రీజర్, ఫ్రిడ్జ్‌ల వాడకంలో విద్యుత్ పొదుపు చేసేందుకు పాటించ వలసిన విషయాలను గూర్చి తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ సిజిఎం ఓ. సింహాద్రి అనకాపల్లి విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్, డిఈ సతీష్, పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పేద విద్యార్థులకు సైతం విదేశాల్లోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పిస్తూ మరో వైపు సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి అత్యున్నత స్థాయి విధానపరమైన నిర్ణయాల్లో భాగస్వామి కావాలన్న విద్యార్థుల కలల సాకారానికి ఆర్థిక తోడ్పాటు నందిస్తూ జిల్లాలో "జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం" కింద 13 మంది విద్యార్థులకు రూ.1,33,15,904 నిధులు, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" నకు సంబంధించిన 6గురు విద్యార్థులకు 6 లక్షల 50 వేల రూపాయల విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా॥ కృతికా శుక్లా తెలిపారు.

"జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" నకు సంబంధించిన నిధులను బుధవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుండి కంప్యూటర్‌లో బటన్ నొక్కి వారి ఖాతాల్లోకి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు విడుదల చేశారు.

వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని కోర్టుహాల్ నుండి జిల్లా కలెక్టర్ డా॥ కృతికాశుక్లా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెరికి కార్పొరేషన్ చైర్మన్ గంగాభవాని, లబ్ధిదారులతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా॥ కృతిక శుక్లా మాట్లాడుతూ జిల్లాలో "జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం" కింద 13మంది విద్యార్థులకు రూ.1,33,15,904 విడుదల చేయడం జరిగిందని ఇందులో ఈబీసీ కింద 5గురు విద్యార్థులకు 37,85,423 రూపాయలు, 5గురు కాపు విద్యార్థులకు 61,76,845 రూపాయలు, ఇద్దరు బీసీ విద్యార్థులకు 15,59,642 రూపాయలు, ఒక్క ఎస్సి విద్యార్థికి 17, 93,994 రూపాయలు వారి ఖాతాల్లోకి నిధులు విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

"జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" నకు సంబంధించి 6గురు విద్యార్థులకు 6లక్షల 50 వేల రూపాయల విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు.

**జగనన్న విదేశీ విద్యాదీవెన**

కేవలం శ్రీమంతుల పిల్లలకే అందుబాటులో ఉన్న విదేశీ విద్యను పేద విద్యార్థులు సైతం అభ్యసించే వీలు కల్పిస్తూ QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ / టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ ప్రకారం ఇంజనీరింగ్, మెడిసిన్, లా, జర్నలిజం మొదలైన 21 ఫ్యాకల్టీలలో టాప్-50 ర్యాంకుల్లో ఉన్న కళాశాలల్లో ప్రవేశం పొందిన ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు రూ.1 కోటి వరకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్, విమాన ప్రయాణం, వీసా ఖర్చులతో సహా దీని ద్వారా ప్రపంచంలోని టాప్ 320కి పైగా అత్యుత్తమ కళాశాలల్లో ఉచితంగా చదువు కునేందుకు మన రాష్ట్ర విద్యార్థులకు అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు.

**జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం**

సివిల్ సర్వీస్ పరీక్షలో ప్రిలిమినరీ పరీక్ష పాసైన విద్యార్థులకు రూ. 1లక్ష ప్రోత్సాహకం మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణులైతే అదనంగా మరో రూ. 50 వేల ప్రోత్సాహకం" ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాల అభ్యర్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన శిక్షణతో పాటు వారు సొంతంగా ప్రిపేర్ అయ్యేందుకు ఆర్థికంగా తోడ్పాటు నందిస్తూ ఎలాంటి పరిమితి లేకుండా అభ్యర్థులు ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలు పాసైన ప్రతిసారీ నగదు ప్రోత్సాహకం ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సాంఘిక సంక్షేమ జాయింట్ డైరెక్టర్ డీవీ రమణ మూర్తి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.నారాయణ, బీసీ సంక్షేమ అధికారిణి ఎన్. రాజేశ్వరి, లబ్ధిదారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ భోగలింగేశ్వర స్వామి ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆలయ చైర్మన్ అల్ల నాగేశ్వరరావు తెలిపారు. ఆలయంలో వినాయకుని గుడి వద్ద శాంతి మండపం నిర్మించాలని ఆలయ కమిటీ నిర్ణయించిందని అన్నారు. అలాగే భక్తుల సౌకర్యార్థం ఆలయంలో చెప్పులు స్టాండ్, పైపులైన్లు, వాటర్ ట్యాంక్ నిర్మించాలని ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. దాతలు ముందుకొస్తే ఆలయం చుట్టూ ఫ్లోరింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. బుధవారం ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ అండదండలతో ఆలయ దేవస్థాన కమిటీ చైర్మన్‌గా శరన్నవరాత్రి ఉత్సవాలు, కార్తీకమాస ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించామన్నారు. మార్చి 8న మహాశివరాత్రి మహో త్సవాన్ని కూడా అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఆలయ పాలక వర్గ సభ్యుల సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమన్నారు. భవిష్యత్ కార్యక్రమాలు కూడా సమన్వయంతో నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో కొణతాల కృష్ణంరాజు, కొణతాల త్రినాధ, వానపల్లి తాతీలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికంగా ఎదగాలి



**విజయనగరం:** జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఎక్కువుగా అవకాశాలు ఉన్నాయని, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ జిల్లా అవసరాలకు తగ్గట్టుగా వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మహిళలకు సూచించారు. ముఖ్యంగా అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ రానున్న దృష్ట్యా ఇప్పటి నుండే ప్రణాళికలు తయారు చేసుకోవాలని, ఎయిర్పోర్ట్ ప్రారంభం నాటికి గ్రౌండ్ వర్క్ పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ శాఖలలో ఉండే పథకాలన్నిటిని కన్వర్జెన్స్‌తో అవకాశాలను అంది పుచ్చుకోవాలని, అందుకోసం శిక్షణా కార్యక్రమాలను అందించాలని పి.డి. కళ్యాణ చక్రవర్తికి తెలిపారు. బుధవారం మహిళా ప్రాంగణం సందర్శించి జిల్లా సమాఖ్య సమావేశంలో పాల్గొని కలెక్టర్ ప్రసంగించారు. తొలుత మహిళా ప్రాంగణం ఆవరణలో మొక్కలు నాటి, మహిళలతో నిర్వహించబడుతున్న నర్సరీని సందర్శించారు. అదే విధంగా అదే ఆవరణలో కూరగాయల విత్తనాలను చల్లి మహిళలతో ముచ్చటించారు. నర్సరీ వలన, అక్కడ పండిస్తున్న కూరగాయలు, పూల వలన నెలకు ఎంత సంపాదిస్తున్నారని వివరాలను అడిగారు. అనంతరం జరిగిన సమావేశం లో మహిళలతో ముఖాముఖి ముచ్చటించారు. జిల్లా సమాఖ్య ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను, వారు చేస్తున్న వ్యాపారాలను, కార్యకలాపాలను కలెక్టర్‌కు సమాఖ్య ఈ సి సభ్యలు వివరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి సూచీలలో ఆరోగ్యం అత్యంత ప్రధానమైనదని, మహిళా సంఘాల ద్వారా మహిళల్లో, పిల్లల్లో రక్త హీనత లేకుండా అవగాహన కలిగించాలని తెలిపారు. అలాగే బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాల పై గ్రామాల్లో చైతన్యం కలిగించాలని తెలిపారు. ఎర్లీ ప్రగ్నెన్సి వలన కలిగే నష్టాలను వివరించలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు పూర్తిగా ఆగిపోవాలని, అందుకు మహిళలే నడుంకట్టాలని అన్నారు.

ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా 5 రకాల క్రీడలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల కోసం ప్రతి ఒక్కరూ సచివాలయ పరిధిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, గ్రామాల్లో అందరితో రిజిస్ట్రేషన్ చేయించాలని తెలిపారు. మహిళా సంఘాలు అనేక ఆర్థిక కార్యకలాపాలను చేస్తూ సామజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారని అభినందించారు.

డి.ఆర్.డి.ఎ పి.డి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ జిల్లా సమాఖ్య ద్వారా అనేక ఆర్థిక కార్య కలాపాలు జరుపుతూ 7.8 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసుకున్నారని వివరించారు. ప్రతి మండలంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇంకను విస్తరించడానికి ప్రణాళికలు వేయడం జరిగిందని తెలిపారు. పౌల్ట్రీ, డైరీ, మిల్లెట్ ప్రాసెసింగ్ తదితర వ్యాపారాలకు రుణాల కోసం బ్యాంకులు కూడా ముందుకు వస్తున్నాయని తెలిపారు.

ఈ సమావేశంలో ఎ.పి.డి సావిత్రి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు వెంకట లక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షులు, ఈ సి సభ్యులు, డి.పి.ఎం లు., పాల్గొన్నారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

## 11వ వార్డులో సుమారు రూ.48.50 లక్షలతో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జోన్-2 ఆరిలోవ 11వ వార్డు పరిధిలోని బాలాజీ నగరలో జివిఎంసి నిధులతో సుమారు రూ 48.50 లక్షల వ్యయంతో సిసి కాలువలు, బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని, ఆరిలోవ ప్రాంతంలో కోట్లాది రూపాయిలు వెచ్చించి ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. నేడు బాలాజీ నగర్‌లో సుమారు రూ.15.50 లక్షల వ్యయంతో సిసి కాలువలు, 33 లక్షల రూపాయల వ్యయంతో తారురోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించామన్నారు. అలాగే ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకొని అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, 11వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గొలగాని శ్రీనివాసరావు, వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర



**విజయనగరం:** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో దాగున్న క్రీడాప్రతిభను వెలికి తీయడంతో పాటు భావి పౌరులను శారీరకంగా ఆరోగ్యవంతులుగా రూపొందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. డిసెంబరు 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయ స్థాయిల్లో పోటీలను నిర్వహించి, రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్‌లు కృషిచేయాలని కోరారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహణపై ముఖ్యమంత్రి బుధవారం జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శారీరక వ్యాయామానికి ఉపయోగపడే క్రీడలనే ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. పండుగ వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో ఒక క్రీడా మైదానాన్ని గుర్తించి భవిష్యత్తు అవసరాల రీత్యా కూడా అభివృద్ధి చేయాలని కోరారు.

జిల్లాలో ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వీడియో కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా 1.10 లక్షల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు తమ పేర్లు నమోదు చేసుకున్నట్టు తెలిపారు. ఈ పోటీలను తిలకించేందుకు 9 లక్షల మంది ఆసక్తి వ్యక్తంచేస్తూ పేర్లు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. ఐదు క్రీడాంశాల్లో పోటీ పడేందుకు 14 వేల మంది ఆసక్తి చూపారని చెప్పారు. జిల్లాలో పురుషుల కంటే మహిళలే అధికంగా క్రీడల్లో పాల్గొనేందుకు తమ పేర్లు నమోదు చేసుకున్నట్టు చెప్పారు.

పోటీల నిర్వహణ కోసం 321 క్రీడా మైదానాలు సిద్ధం చేశామని, ఇందులో 75 క్రీడా మైదానాలను స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో రూపొందించామన్నారు. క్రీడాకారుల కోసం 20,296 క్రీడా పరికరాల కిట్లు జిల్లాకు చేరినట్లు పేర్కొన్నారు. జిల్లాకు చెందిన అంతర్జాతయ క్రీడాకారిణులు మత్స సంతోషి, ఎస్.పల్లవి, శ్రీలక్ష్మిలను పోటీలకు బ్రాండ్ అంబాసిడర్లుగా నియమిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణపై వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. ప్రతి మండలంలో పోటీల నిర్వహణకు మండల ప్రత్యేకాధికారులను నియమిం చామని, డివిజన్ స్థాయిలో ఆర్.డి.ఓలు పర్యవేక్షణ చేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై కూడా సి.ఎం. ఆరా తీశారు. ప్రతి నియోజకవర్గంలో ఐదు గ్రామాల్లో కార్డుల పంపిణీని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ చెప్పారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, డి.ఇ.ఓ. లింగేశ్వరరెడ్డి, జిల్లాపరిషత్ సి.ఇ.ఓ రాజ్‌కుమార్, డి.ఎం.హెచ్.ఓ. డా.భాస్కరరావు, గ్రామవార్డు సచివాలయాల సమన్వయ అధికారి నిర్మలాదేవి, డి.ఎస్.డి.ఓ., తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సినీ నటుడు బాబుదేవ్ కి సన్మానం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ. చారిటబుల్ ట్రస్ట్ అద్వైర్యంలో. వివిధ రంగాలలో నిష్టాతులైన వారిని ఎంపిక చేసి. వారిని ప్రతి ఏటా రాష్ట్రీయ జాతీయ, అవార్డులతో సన్మానించుకోవడం. గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతుంది. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని.2023 కు గాను. కలలు వైద్యం. సేవ. ప్రాచీన కలలు సంగీతం వాయిద్యం. తదితర విభాగాలలో నిష్టాతులైన వారిని, స్థానిక. పబ్లిక్ లైబ్రరీ సెంట్రల్ హాలులో.. పురస్కార వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఫిలిం జర్నలిజం. మరియు. సినిమా నటన విభాగంలో. సినీ నటుడు బాబుదేవుకి. జాతీయ మహిళా వైస్ చైర్మన్. శ్రీమతి జి. విజయ రమణి. డాక్టర్ ఆలపాటి. ట్రస్ట్ అధినేత, దో మా నా చిన్నారావు. ఎక్స్ డిప్యూటీ, మేయర్, దాడి సత్యనారాయణ, చేతుల మీదుగా, బాబు దేవుని, పువ్వుల గుచ్చాలు అందజేసి, దుస్సాలువలతో సత్కరించి. మైమరిపించే జ్ఞాపికను అందజేశారు, సన్మానాల కార్యక్రమ అనంతరం. సత్యనారాయణ మాట్లాడుతూ. చిన్న రావు సేవలు అజరామరమని, పలు విభాగాలు లోని వారిని సన్మానించడం అద్భుతమైన కార్యక్రమం, ఇందులో సన్మానలు గ్రహీతలైన. బాబుదేవ్ మరియు విజయ రమణి. గత 20 సంవత్సరాలుగా సుపరిచితులని. కొనియాడారు. దోమన చిన్నారావు మాట్లాడుతూ. గత ఏడాది ఢిల్లీలో కూడా ఇలాంటి కార్యక్రమం ఘనంగా చేశామని. వచ్చేయాడాది కూడా 2024లో గోవాలో,, పురస్కార కార్యక్రమంలో ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు, ఇంకా ఈ కార్యక్రమానికి. (ఎక్స్) ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ::ప్రెసిడెంట్:, కృష్ణ కిషోర్. సినీ దర్శకులు సినీ నటులు. సంగీత కళాకారులు. తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## న్యూ హోప్ ఫౌండేషన్ నుండి సేవా పురస్కారం అందుకున్న డా॥ జొన్నకూటి

**తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):** న్యూ హోప్ ఫౌండేషన్ 8 వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో ప్రసిద్ధిగాంచిన పలువురిని జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించడం జరిగింది. విశాఖపట్నంలోని రాక్‌డెల్ హోటల్ వేదికగా న్యూ హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డా॥ ఎం.ఎన్.మల్లీశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలు సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, సామాజిక సేవా కార్యకర్త డా॥ జొన్నకూటి ప్రమోద్ కుమార్ సేవా పురస్కారం అందుకున్నారు. న్యూ హోప్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఒక వృద్ధాశ్రమం కూడా నడుపుతున్నట్లు మల్లీశ్వరి తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా, కుల మత ప్రాంత ప్రమేయం లేకుండా తమ న్యూ హోప్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.




## సమస్య ఉంటే చెప్పండి.. పరిష్కరిస్తాం!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** క్షేత్ర పర్యటనలో భాగంగా 29వ వార్డులో బుధవారం మన ప్రాంతాలలో లిఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌లి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే చెప్పండి పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చారు. దండు బజార్, భుజంగరావుపేట, రామజోగిపేట ఆయా ప్రాంతాలలో ప్రజల నుండి నేరుగా సమస్యలు సానుకూలంగా విన్నారు. పాడైన రోడ్లు, కాలువలు, డ్రైనేజీలు, పెన్షన్ సమస్యలు, ప్రభుత్వ ఇళ్ళ కేటాయింపు తదితర సమస్యలు పై ప్రజలు ఎమ్మెల్యేకి గోడు విన్నవించుకున్నారు. అంగన్వాడి టీచర్

ఎమ్మెల్యేతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులమని పథకాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమ జీతాలు పెంచాలంటూ ఎమ్మెల్యేని కోరారు. ఆమె ప్రశ్నకు వాసుపల్లి బదులిస్తూ

7000 గా ఉన్న జీతాన్ని 11,500 జగనన్న పెంచారని గుర్తు చేశారు. తప్పకుండా మీ సమస్యలు జగనన్న దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఇంటింటా సమస్యలు పరిష్కరించేందుకు నేరుగా ప్రజల నుండి స్పందన తెలుసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని, దానికి అవసరమైన అభివృద్ధి సంక్షేమ ఫలాలు లతో పాటు ప్రజల సమస్యలు తీర్చడం కూడా తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో

వార్డు అధ్యక్షులు, వైసీపీ నాయకులు, జే సి ఎస్ సభ్యులు, వైస్సార్సీపీ సీనియర్ కార్యకర్తలు, జీవీఎంసీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక భరోసా లభించింది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మేము గాజువాకలోని రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాం. చిన్నప్పటి నుంచి నాకు చదువంటే చాలా ఇష్టం. మా తల్లిదండ్రులు కూడా చిన్నప్పటి నుంచి ఆ దిశగానే ప్రోత్సహించారు. అయితే మాకు అండగా ఉండే నా తండ్రి మరణించడంతో నా చదువు మధ్యలోనే ఆగిపోతుందని భావించి బాధపడ్డాను. ఇటువంటి తరుణంలో ప్రభుత్వం పూర్తి ఫీజు రీ ఎంబర్స్మెంట్ అందించడం నాకు వరమైంది. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సహంతో ఎంబిబిఎస్ చదివిన నేను ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన భరోసాతో సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్నాను. ప్రిలిమ్స్ అయింది. ఇంకా మెయిన్స్ రాయాల్సి ఉంది. ఇటువంటి పథకాన్ని పెట్టి మా లాంటి వారిలో భరోసాను నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.





# మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

## తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పీఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 21-01-2024, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమోనీ

:9393949345, 8074541283

Compli


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676